ప్రజాశక్తి

శనివారం 19 నవంబర్ 2022

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

దొంగలకు అడ్డాగా పట్టణ ప్రణాళిక

◆ రుషికొండ.. కబ్జాలకు అండ

◆ ఎకరా స్థలంలో తాజాగా ఓయో హోటళ్ల నిర్మాణం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రుషికొండలోని తారకరామ లే అవుట్, మధురవాడలోని సర్వే నెంబరు 334/4లో ఎకరాకుపైగా స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు జరుగుతున్నా పట్టణ ప్రణాళిక అధికారులకు పట్టడం లేదు. ప్లాన్‌కు సదరు డెవలపర్ దరఖాస్తు చేయకపోయినా ప్లానింగ్ అధికారులకు చీమ కుట్టినట్టు అయినా అనిపించకపోవడం గమనార్హం. రుషికొండ ఇప్పటికే అక్రమార్కులకు అడ్డాగా వెలుగొందుతోంది. చెన్నాదాస్ ఎకరాలకు ఎకరాల ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసినా ఎలాంటి చర్యా రెవిన్యూ, జివిఎంసి అధికారులు తీసుకోలేదు. ఈ ప్రాంతంలో ఎవ్వరి నోట విన్నా సరే కబ్జాలకు, అక్రమ కట్టడాలకు జివిఎంసి ప్లానింగ్ విభాగం అనుమతి అవసరం లేదన్న మాటే వినిపిస్తోంది. ఇదే విషయాన్ని సామాన్యులు సైతం బాహాటంగా చెప్పుకోవడం ఆనవాయితీగా ఉంది. జివిఎంసి 8వ వార్డు పరిధిలోకి ఈ అక్రమ కట్టడం వచ్చినా స్థానిక కార్పొరేటర్ పట్టించుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సచివాలయ సిబ్బంది అభ్యంతరం తెలిపినా జోన్ 2 జివిఎంసి అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ అక్రమార్కులకు ఇలా పలు సందర్భాల్లో కొమ్ముకాస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రుషికొండ, ఎండాడ, ప్రస్తుత తారకరామ లే అవుట్‌లో జరుగుతున్న ఈ అక్రమ కట్టడంపై స్థానికులంతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా జివిఎంసి అధికారులు సదరు రియల్ ఎస్టేట్ నిర్వాహకుల వద్ద లంచాలు తీసుకుని మిన్నకున్నట్లు సర్వత్రా చెప్పుకుంటున్నారు. టౌన్ ప్లానింగ్‌కు సచివాలయ సెక్రటరీ కూడా ఈ అక్రమ నిర్మాణం ఓయోపై రాతపూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. జోన్ 2 జివిఎంసి అధికారులు దీన్ని బయటకు రాకుండా తొక్కిపట్టడం చూస్తే అక్రమాలకు ఆస్కారం ఇచ్చినట్టు కనిపిస్తోంది.



ఆక్రమిత స్థలంలోని నిర్మాణాలు



మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

'నాడు - నేడు'తో..

మెరుగైన వసతులు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నాడు - నేడు పథకం ద్వారా పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూళ్లు, కాలేజీలకు నూతన భవనాలతో పాటు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో ఎస్‌సి రెసిడెన్సియల్ స్కూళ్లు, కాలేజీల ప్రిన్సిపాల్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్య, మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు వసతి తదితర అంశాలపై చర్చించారు. అదే విధంగా నాడు - నేడు ద్వారా చేపట్టిన పనులపై సమీక్షించారు. అనంతరం చినగదిలి మండలంలో సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ చేశారు. అనంతరం వసతి గృహంలో రమాభాయి అంబేద్కర్ లైబ్రరీని, ప్యూరిపై వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాల గురించి మిగతా 2లో..

భీమిలి బీచ్‌లో ఇద్దరు విద్యార్థుల గల్లంతు

▶ వార్త మెయిన్‌లో..

పంటల గిట్టుబాటు ధర చట్టం తేవాలి

▶ వార్త 6లో..

ధాన్యం కొనుగోలుకు ప్రాధాన్యత

▶ వార్త 6లో..



దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న నాయకులు

ఉక్కు ప్రయివేటీకరణతో రిజర్వేషన్లకు గండి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయటం వల్ల రిజర్వేషన్లను కోల్పోవాల్సి ఉంటుందని, అదే జరిగితే ఎస్‌సి, ఎస్‌టి వంటి అణగారిన తరగతుల వారికి ఉపాధి లేకుండా పోతుందని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి ఎం.వి.ప్రసాదరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు శుక్రవారానికి 596వ రోజుకు చేరాయి. దీక్షల్లో మున్సిపల్ కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలో ఉండడంతో రిజర్వేషన్ల ద్వారా ఎస్‌సి, ఎస్‌టిలు వందలాది మంది ఆ సంస్థలో ఉపాధి పొందారన్నారు. దీక్షల్లో డి.పెంటారావు, పి.వెంకటేష్, గౌరీష్, పైడిరాజు, శాంతి, కృష్ణవేణి, సుజాత పాల్గొన్నారు.

డిసెంబర్ 22, 23 తేదీల్లో..

సిఐటియు విశాఖ జిల్లా మహాసభ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సిఐటియు విశాఖ జిల్లా 12వ మహాసభలు డిసెంబర్ 22, 23 తేదీలలో జరుగనున్నాయని, వీటిని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్ కోరారు. శుక్రవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ విశాఖ నగరంలో జరిగే ఈ మహాసభల జయప్రదం కోసం నగర ప్రజలు, కార్మికులు ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక వర్గంపై కక్ష కట్టిందన్నారు. కార్మిక వర్గం బ్రిటీష్ కాలంలోనే పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను తొలగించి, 4 లేబర్ కోడ్స్‌గా మార్చివేసి హక్కులను కాలరాస్తోందన్నారు. రైల్వే, పోర్టు, ఎల్‌ఐసి, బ్యాంకులు, విమానాశ్రయాలు, చమురు సంస్థలు, రక్షణ రంగం, వైజాగ్ స్టీల్‌ప్లాంట్ వంటి ప్రభుత్వరంగ పరిశ్రమలను కారుచౌకగా కార్పొరేట్లయిన అంబానీ, అదానీలకు కట్టబెడుతోందన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు రాజీ లేని పోరాటం చేస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 600 రోజులుగా అన్ని కార్మిక, ప్రజా సంఘాలను కలుపుకొని పోరాడు తోందన్నారు. భారతదేశ రక్షణ, కార్మిక వర్గ హక్కుల సాధన, ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణ, భారత రాజ్యాంగపు విలువలను కాపాడటం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామా జిక సమానత్వం, ఆర్థిక స్వావలంభన, ఫెడరల్ వ్యవస్థ అమలు కోసం అహర్నిశలూ పోరాడుతోందన్నారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, స్కీం వర్కర్ల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తోందని తెలిపారు. కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్‌ఐ, ఉద్యోగ భద్రత, సెలవులు వంటి కార్మిక చట్టాల అమలు కోసం రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 'కోవిడ్ కేర్ సెంటర్స్' ఏర్పాటు చేసి కరోనా విపత్కర కాలంలో ఉచిత వైద్య సేవలందించిందన్నారు. సేవా దృక్పథంతో ముందుకెళ్తోందని చెప్పారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల్లో స్థానిక యువతకు 75 శాతం ఉపాధి కల్పించాలని అవిరళ కృషి సలుపుతోందన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, అధిక ధరలను అరికట్టాలని, ప్రజలపై వేస్తున్న పన్నుల భారాలను రద్దు చేయాలని కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాడుతోందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మిగతా 2లో..



మహాసభల వివరాలు వెల్లడిస్తున్న కుమార్

మొదటి పేజీ తరువాయి..

'నాడు - నేడు'తో మెరుగైన వసతులు

అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్కరమాని విజయ నిర్మల, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదనరావు, ఎస్‌సి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ సునీల్ రాజ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరక్టర్ రమణమూర్తి, రమాభాయి అంబేద్కర్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు జి.అర్జున, డాక్టర్ బి.ఉదయకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

డిసెంబర్ 22, 23 తేదీల్లో.. సిఐటియు విశాఖ జిల్లా మహాసభ

కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై డిసెంబరు 22, 23 తేదీల్లో విశాఖ నగరంలో జరిగే మహాసభల్లో భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి బి.జగన్, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ కె.కుమార మంగళం పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ఇష్రె కృషి అభినందనీయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పర్యావరణ పరిరక్షణ కోసం సహజ వనరులను వినియోగించుకుంటూ.. పలు అవగాహన కార్యక్రమాలతో ఇష్రె ముందుకు వెళ్లడం అభినందనీయమని డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్ కుమార్ సత్పతి అన్నారు. ఇష్రె (ఇండియన్ సొసైటీ ఆఫ్ హీటింగ్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ ఇంజినీర్స్) విశాఖపట్నం ఛాప్టర్ ఆధ్వర్యంలో దిష 2.0 థీమ్ 2022 - 23 పేరిట వైఎంసిఎ హాల్లో శుక్రవారం ఉర్జావరన్ సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అధిక ఖర్చుల కారణంగా గ్రామీణ భారతదేశంలో అధిక నాణ్యతా ప్రమాణాలు పాటించలేకపోతున్నారన్నారు. దీనిని అధిగమించేందుకు ఇష్రె వంటి సంస్థలు గ్రామీణ ప్రజలకు ఉన్నత సేవలు అందించాలని సూచించారు. ఇష్రె విశాఖపట్నం చాప్టర్ అధ్యక్ష, కార్యదర్శులు మొహమ్మద్ యాసిన్ బాబా, ఎన్.రాంప్రసాద్ మాట్లాడుతూ సోలార్ మూవెంట్ ప్రారంభమైనప్పటి నుంచి క్రమక్రమంగా ప్రైవేట్, ప్రభుత్వ సెక్టార్లు సోలార్ ఆధారిత ఉత్పత్తులపై ఆధారపడుతున్నాయన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షణకు అవకాశం ఏర్పడుతోందన్నారు. సదస్సులో అత్యాధునిక టెక్నాలజీని వినియోగించిన హెచ్‌వి ఎసి, స్మార్ట్ హోమ్స్, ఎలక్ట్రికల్, బిల్డింగ్ ఆటోమేషన్ వంటి వివిధ రకాల సబ్జెక్టులపై అవగాహన కల్పించారు. ఇష్రె విశాఖపట్నం చాప్టర్ ట్రెజరర్ వి.కామేశ్వరరావు, కన్వీనర్లు డొక్కా రవీంద్రనాథ్, యుఎంసి పట్నాయక్, పూర్వపు అధ్యక్షులు కుమార్ రాజా, ఛాప్టర్ ఫౌండర్ లీలా ప్రసాద్ గాయత్రి, గీతం యూనివర్సిటీ విద్యార్థులు, లోకల్ హెచ్‌వి ఎసి డీలర్లు, నేషనల్ పార్టనర్లు పాల్గొన్నారు.

త్వరలో తెలుగు శక్తి ప్రజా చైతన్య యాత్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రభుత్వ విధానాలను ఎండగట్టే క్రమంలో త్వరలోనే ప్రజా చైతన్య యాత్ర ప్రారంభిస్తానని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి.రామ్ తెలిపారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే క్రమంలోనే తాను ప్రజల్లోకి వెళుతున్నట్లు తెలిపారు. ముందుగా ఉత్తరాంధ్రలో యాత్ర కొనసాగుతుందన్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా తన ప్రజా చైతన్య యాత్ర ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారిని వేధించడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని ఆరోపించారు. తాను ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తున్న నేపథ్యంలో మంత్రి అమర్‌నాథ్ అనుచరుడు ఫోన్ చేసి బెదిరించడం ఎంతవరకు సమంజసమన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు, ఎంవిపి పోలీస్ స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేసినా బెదిరించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేయలేదన్నారు. ఏది ఏమైనా తాను బెదిరింపులకు భయపడేది లేదన్నారు.

ప్రతి శుక్రవారం డ్రై డే పాటించండి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వ్యాధులు వ్యాపించకుండా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పిలుపునిచ్చారు. 'ఫ్రైడే - డ్రైడే' సందర్భంగా జోన్-4లోని 29వ వార్డు పరిధిలో దండుబజారు, సాయిబాబా నగర్ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ ఉరికూటి నారాయణతో కలసి సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్‌ఎల్‌జి.శాస్త్రి, జోనల్ కమిషనర్ చక్రవర్తి వారి వెంట ఉన్నారు.

కృష్ణకు ఘన నివాళి

ప్రజాశక్తి - ఎంవిపి. కాలనీ : ఇటీవల మరణించిన సూపర్ స్టార్ కృష్ణ సంతాప సభను శుక్రవారం ఆంధ్ర విశ్వ విద్యాలయం మానవ వనరుల అభివృద్ధి కేంద్రం సెమినార్ హాలులో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యాన నిర్వహించారు. కృష్ణ చిత్రపటం వద్ద అందరూ నివాళ్లర్పించారు. సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ఆచార్య ఎన్ఎడి.పాల్, నరవ ప్రకాశరావు మాట్లాడారు.

సందడిగా జెవివి చెకుముకి సంబరాలు



నిర్మల స్కూల్‌లో జరిగిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ జిల్లాలో జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యాన జోనల్ స్థాయిలో చెకుముకి సంబరాలు సందడిగా సాగుతు న్నాయి. శుక్రవారం స్టీల్‌ప్లాంట్, పెదగంట్యాడ, గాజువాక, గోపాల పట్నం, పెందుర్తి, కంచర పాలెం, మద్దిలపాలెం మధురవాడ ప్రాంతాల్లో సంబరాలు జరిగాయి. స్కూలు స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జోన్ స్థాయికి సెలక్టు అయిన 370 టీంలకు పరీక్షలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 130 టీంలను డిసెంబరు 11న అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్సు సంబరాల పోటీకి ఎంపిక చేశారు. ప్రతి జోనులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల స్థాయిలో టాపర్స్ అందరికీ సరిఫికెట్లు అందజేశారు. కార్యక్రమాల్లో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మురళీధర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పివి.గోపాలరావు, జిల్లా నాయకులు రత్నారావు, ఎస్‌వి.రమణ, శేషగిరి, ఇందూ శ్రీనివాస్, చిలకా మూర్తి, అప్పలరెడ్డి, రఘురామ్, కొండలరావు, వెంకటరాజు, గణేష్, బాబూరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

కూర్మన్నపాలెంలో..

చెకుముకి సంబరాల్లో భాగంగా జోనల్ స్థాయి పరీక్ష శుక్రవారం నిర్మల ఇంగ్లీష్ మీడియం స్కూలులో జరిగింది. 45 టీములు పాల్గొన్నాయి. 10 టీములు జిల్లా స్థాయికి అర్హత సాధించాయి. నిర్మల స్కూలు ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ రత్న కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్, వై.కృష్ణారావు, ఎవిఎస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జెవివి ప్రతినిధులు కెవి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.

సిబిసిఎన్‌సి టిడిఆర్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ : సిరిపురం మెయిన్ రోడ్డులో ఉన్న కైలాసమెట్టలోని కాన్వేషన్ బాపిస్టు చర్చెస్ ఆఫ్ నార్తన్ సిరికార్స్ (సిబిసిఎన్‌సి) స్థలంలో 18,390 గజాల స్థలాన్ని నిబంధనలు ఉల్లంఘించి కేటాయించిన టిడిఆర్‌ను తక్షణమే రద్దు చేసి అందుకు కారకులైన అధికారులపై చర్యలు చేపట్టాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు ఆయన జివిఎంసి కమిషనర్‌కు, మున్సిపల్ ప్రత్యేక కార్యదర్శికి లేఖలు పంపించారు.

జివిఎంసి స్థాయీ సంఘంలో అంశాలన్నీ ఆమోదం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి స్థాయీ సంఘం సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశ మందిరంలో జరిగింది. స్టాండింగ్ కమిటీ అంశాలలో టేబుల్ అజెండాతో కలిపి మొత్తం 11 అంశాలను పొందుపర్చగా అన్నీ ఆమోదం పొందాయి. స్థాయీ సంఘ సభ్యులందరితో పాటు అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, కార్యదర్శి పి.నల్లనయ్య, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ ఎంవివి అక్రమాలపై దర్యాప్తు చేపట్టాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కూర్మన్నపాలెంలో వైసిపి విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎంవివి.సత్యనారాయణ అక్రమ నిర్మాణాలపైనా, సంబంధిత స్థలంపైనా జిల్లా కలెక్టర్ తక్షణం విచారణ జరపాలని టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, విశాఖ ప్రధాన కార్యదర్శ పాశర్ల ప్రసాద్, కార్పొరేటర్, రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ పాల్గొన్నారు.

సింహాచలం రైల్వే స్టేషన్‌లో మాక్ డ్రిల్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సింహాచలం రైల్వేస్టేషన్ యార్డులో శుక్రవారం రైల్వే సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్ సత్పతి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం సాగింది.

ప్రేమోన్మాదిని శిక్షించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ : దేశ రాజధాని ఢిల్లీలో శ్రద్ధా వాకర్‌ను ప్రేమ పేరుతో వంచించి, వివాహం చేసుకుంటానని మోసగించి ఆ తరువాత దారుణంగా హత్య చేసిన ఆఫ్తాబ్ పూనావాలాను కఠినంగా శిక్షించాలని ఎల్ఐసి వర్కింగ్ ఉమెన్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ జి.సూర్యప్రభ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో మహిళలపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీలో వెలుగు చూసిన శ్రద్ధా వాకర్ హత్య ఇంకొక హృదయ విదారక సంఘటన అన్నారు. హత్య చేసి ఆమె శరీరాన్ని ముక్కలు ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లో భద్రపరిచి రోజుకొక ముక్కను వేర్వేరు ప్రాంతాల్లో విసిరి, క్రూరంగా వ్యవహరించిన నిందితుడు ఆఫ్తాబ్ పూనావాలాను క్షమించకూడదన్నారు. ఆ సంఘటనపై కేంద్రమంత్రి కేశవ్ కిషోర్ వ్యాఖ్యానిస్తూ చదువుకున్న అమ్మాయిలు సహజీవనం చేయడం తప్పు అని చెప్పడం, తల్లిదండ్రుల అనుమతులు లేనప్పుడు సహజీవనం సరికాదని పేర్కొనడం మంత్రి హోదాకు తగదన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRL. DISTRICT JUDGE CUM SPECIAL OFFICER UNDER AP TENANCY APPELIATE TRIBUNAL AT SRIKAKULAM
I.A. 1017/2021 IN ATA /2021

Between:
Seemala Suryanarayana (Died) and others -- Petitioners/Appellants
And :
Silla Ramanayya (Died) and others --Respondents/Respondents

NOTICE TO :
R5: Killamsetti Jayasri W/o Narayana Rao, D/o Silla Late Ramanayya , Hindu, aged 59 years. house hold duties, R/at Thatichetlapalam, Visakhapatnam.
R6: Kadiyam Sarala W/o Ramakrishna Sastry, D/o Silla late Ramanayya , Hindu aged 57 years ,House hold duties R/at Peddawaltair, Visakhapatnam
R7: Kottakota Radha W/o Ramesh kurmanath, D/o Silla Late Ramanayya , Hindu, Aged 55 years, house hold duties R/at of Mvp Colony, Sector-14, Visakhapatnam.

NOTICE

Please take notice that the above petition filed by the petitioners and the matter is posted for notice to you on **28/11/2022 at about 10;30 am** for your appearance,hence you are hereby directing to appear either Personally or through your council on that day before the above court and if you fail to appear on or before 10:30 am on 28/11/2022,otherwise the matter will be proceed in your absence

A order of the Court

Smt. MATHALA CHANDANA
Advocate,Srikakulam
Ph: 9059514667

IN THE HON'BLE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.208/2021

Between:
Pentakota Appa Rao ...Plaintiff
And:
Deddam Ramana Appa Rao ...Defendant

SUMMONS

To,
Defendant :
Deddam Ramana Appa Rao,
S/o. Tammayya, Hindu,
aged 35 years,
R/at D.No. 1-125,
Lagisetti Palem,
Sabbavaram Mandal,
Visakhapatnam District.

Please take notice that the above named plaintiff has instituted the above case against you and the matter stands posted to **02-12-2022** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **02-12-2022** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

K.S.S. NARAYANA & D.SANTHI
Advocates, Visakhapatnam,
Cell: 9290919018, 8498992534

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: BHEEMUNIPATNAM
O.S.221/2021

Between:
Chodavarapu Venkata Swamy ...Plaintiff
And:
Yerra Eswara Rao ...Defendant

SUMMONS

To,
The Defendant :
Yerra Eswara Rao,
S/o. Late Rama Rao,
Hindu, aged 49 years,
Business, R/at D.No. 3-4,
Kusulavada Village,
Anandapuram Mandal,
Visakhapatnam District.

Please take notice that the above named plaintiff has instituted the above case against you and the matter stands posted to **23-11-2022** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **23-11-2022** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

MARAGADA RAGHURAM,
Advocate
Visakhapatnam,
Cell: 7997544999.

IN THE HON'BLE COURT OF THE I ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM
I.A. 93/2022 in O.S. 526/2015

Between:
Sri Pudi Shankara Rao ...Petitioner/Plaintiff
And:
Sri Pudi Mohan Rao @ Mohan Raju and others ...Respondents/Defendants

NOTICE

To,
R-6 : Smt. P. Leela,
W/o. P. Ganesh Kumar,
D.No.49-15-4, Ganesh Nagar,
Lalitha Nagar, Near Thondam
Vinayaka Temple, Akkayyapalem,
Visakhapatnam-16.
R-7 : P. Lokesh,
S/o. P. Ganesh Kumar, Rest-do-
R-8 : P. Anusha Vidya,
D/o. P. Ganesh Kumar, Rest-do-
R-9 : Smt. P. Hema,
W/o. P. Jagadeesh Kumar, Rest-do-
R-10 : Sri P. Anant Atchut,
S/o. P. Jagadeesh Kumar, Rest-do-

Whereas the above named petitioner as filed the above I.A.93/2022 for added the parties against you the same stands posted to **05-12-2022** for notice to you. You are therefore hereby called upon to appear on **05-12-2022** at **10:30 A.M.** either in person or by a Pleader to answer the above petition or else the matter will be disposed of in your absence according to law.

K. PRABHAVATHI,
Advocate
G-6, A-Block, Ramalakshmi Estates,
Visakhapatnam-17.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE Cum M.A.C.T, AT : VISAKHAPATNAM
M.O.P. 519/2018

Between :
Anantarapu Nagaraju & others ...Petitioners
And:
Chekuri Venkata Raju & 2 others ...Respondents

NOTICE

To,
Respondent No.1 :
Chekuri Venkata Raju,
S/o. Rama Raju, Hindu,
aged 43 years, R/at D.No.2-13/1,
Sundarayya Colony,
Sri Nagar, Gajuwaka,
Visakhapatnam.

Please take notice that the above named petitioners herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **02-12-2022** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **02-12-2022** at **10:30 A.M**. in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

B. RAMA GOPALA RAJU, CH. GEETHA,
Advocates
Narsipatnam, VSP Dist,
Cell: 9494189512

IN THE HON'BLE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 289/2021

Between:
G. Surya Gopal ...Plaintiff
And:
B. Hari Gopal & Another ...Defendants

SUMMONS

To,
Defendant No.2:
Sri Vangala Koteswara Rao,
S/o. Sri V. Jagan Mohan Rao,
Hindu, aged 43 years,
R/at 45-43A-22F,
Srinivasa Nagar, Akkayyapalem,
Visakhapatnam

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **28-11-2022** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **28-11-2022** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
V. CHANDRA SEKHAR,
Advocate
Visakhapatnam-17,
Cell : 98483 13236.

సివిల్ జడ్జీల బదిలీలు

ప్రజాశక్తి- లీగల్ విలేకరి : రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగోన్నతి బదిలీలలో భాగంగా ఉమ్మడి విశాఖ జిల్లాలోనూ పలువురు జూనియర్ సివిల్ జడ్జీలను, సీనియర్ సివిల్ జడ్జిలుగా ప్రమోషన్ కల్పించి బదిలీ చేస్తూ శుక్రవారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఖాళీగా ఉన్న విశాఖపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పోస్టులో ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.రాధాకృష్ణమూర్తి ప్రమోషన్‌పై రానున్నారు. ఇక్కడే ఒకటో అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న ఎస్ సుజాతను ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా నియమించారు. ఆ స్థానంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా తిరుపతిలో విధులు నిర్వహిస్తున్న ఎం.దుర్గా వెంకటనాగ సింధూర ప్రమోషన్‌పై వస్తున్నారు. గాజువాకలో ఎనిమిదవ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎన్ శ్రీవిద్యను ఇక్కడే ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా నియమించారు. ఆ స్థానంలో అమలాపురం నుండి శ్రీలక్ష్మి ఉద్యోగోన్నతిబదిలీపై వస్తున్నారు. వీరంతా కొత్త స్థానాల్లో ఈనెలాఖరులోపు విధుల్లో చేరాలని హైకోర్టు రిజిస్టర్ సునీత ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

'టెండర్' వైద్యుల నియామకం వద్దు

ప్రజాశక్తి-సీతమ్మధార: టెండర్ విధానంలో రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యుల నియమించాలన్న ఆలోచన ఉంటే వెంటనే దాన్ని విరమించుకోవాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు శుక్రవారం శ్రీనగర్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, వినడానికి వింతగా ఉన్న ఈ ప్రతిపాదనతో వైద్యవృత్తికి ఉన్న పవిత్రతను దిగజార్చ్చిదని కోరారు. వైద్యఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న 269 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 260 అసోసియేట్ ప్రొఫెసర్లు,196 ప్రొఫెసర్ పోస్టులు, ఏపివివిపిలో ఖాళీగా ఉన్న 186 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులను ప్రభుత్వం సమర్థతతో పనిచేసే వైద్యులను నియమించాలని కోరారు సమావేశంలో మహిళా సత్తా రాష్ట్ర ప్రతినిధి ఐ.ఆనంతలక్ష్మి, రాజేశ్వరి,రూప పాల్గొన్నారు.

ఘనంగా గ్యార్వి షరీఫ్ చందనోత్సవం

ప్రజాశక్తి - కంచరపాలెం : 53వ వార్డు డాక్టర్ జాకీర్ హుస్సేననగర్ మస్జిద్ ఈ అల్ ఖదిర్ ఆధ్వర్యంలో గ్యార్వి షరీఫ్ చందనోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున ఫజర్ నమాజ్‌ను ఆచరించిన ముస్లిం సోదరులు ఖురాన్ పఠించారు. సాయంత్రం మర్రిపాలెం పరిసర ప్రాంతాల్లో చందనోత్సవ ర్యాలీ నిర్వహించి, హజరత్ గౌస్ పాక్ నిశాని షరీఫ్ వద్ద ఫాతిహా నిర్వహించి బావుట(పవిత్ర వస్త్రం) సమర్పించారు. కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షులు మున్నా, ఉర్సు కమిటీ సభ్యులు నిజాముద్దీన్, గౌస్, బబ్బులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -కంచరపాలెం : 53వ వార్డు నరేంద్రనగర్‌లో రూ.28లక్షలతో డ్రైనేజీ గెడ్డ అడుగున కాంక్రీట్ పనులు, గ్రీన్ గార్డెన్స్‌లో సిసి రోడ్డుపనులకు ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ ఛైర్మన్ కెకె.రాజు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బర్కత్ అలీ, వార్డు వైసిపి అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, తుల్లి చంద్రశేఖర్, సదరం జ్ఞానేశ్ బాబ్జి, రామలక్ష్మి, రామారావు, హనుమంత్,, సూర్య పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమాతో అండ

ప్రజాశక్తి -ములగాడ: ప్రమాదంలో మృతి చెందిన 59వ వార్డు గణపతినగర్‌కు చెందిన లారీ డ్రైవర్ తెలపాక సత్యారావు కుటుంబానికి వైఎస్సార్‌బీమా కింద పరిహారం అందనుందని వార్డు వైసిపి అధ్యక్షుడు పుల్లి సురేష్‌యాదవ్ తెలిపారు. ఈ మేరకు మంజూరు పత్రాలను మృతుని భార్య లక్ష్మికి అందజేశారు. సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీ ప్రసాద్, గణపతినగర్ గ్రామాధ్యక్షులు మీసాలఅప్పలరాజు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైసిపి సమన్వయకర్త కెకె.రాజు గ్రీవెన్స్ నిర్వహించారు. సమస్యలపై అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, పి.ఉషశ్రీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, వార్డు అధ్యక్షులు నీలి రవి, షేక్ జుబైర్, గోవింద్, సంతోష్, అనిల్ శర్మ పాల్గొన్నారు

కిమ్స్ ఐకాన్‌లో అరుదైన చికిత్స

ఒకే రోజు.. ఒకే వ్యక్తికి కిడ్నీ, లివర్ మార్పిడి

ప్రజాశక్తి- గాజువాక : షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్‌ను విజయవంతంగా చేశారు. ఒకేరోజు, ఒకే వ్యక్తికి కిడ్నీ, లివర్ మార్పిడి ఆపరేషన్‌ను నిర్వహించి ఔరా అనిపించారు. అరుదైన ఈ ఆపరేషన్‌కు సంబంధించి వివరాలనుఆసుపత్రి మెడికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ చలపతిరావు ఆచంట నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ఆర్‌కె. మహేష్ తెలిపారు. విశాఖనగరానికి చెందిన 50ఏళ్ల కనక అప్పారావు, వత్తి రీత్యా ఫోటోగ్రాఫర్. హెపటైటిస్-సి వైరస్ సమస్యతో కాలేయం, మధుమేహ సమస్యతో మూత్రపిండాలు దెబ్బతిని, ప్రాణాపాయ స్థితికి చేరు కున్నాడు. అవయవమార్పిడి చేయాల్సిన పరిస్థితుల్లో ఈనెల 2న 70 ఏళ్ల మహిళా దాత నుంచి సేకరించిన కిడ్నీ, లివర్‌ను ఒకే రోజు కిమ్స్ ఐకాన్‌లో ఆపరేషన్ చేసి అమర్చారు. సకాలంలో అవయవదాత దొరకడం, శస్త్రచికిత్స చేయడంతో రోగి ప్రాణాలతో బయటపడి, పదిరోజుల్లోనే కోలుకుని డిశ్చార్జి అయ్యాడు.



మాట్లాడుతున్న కిమ్స్ ఐకాన్ వైద్యులు

ఈ శస్త్రచికిత్సలో లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ రవిచంద్ సిద్ధాచారి, డాక్టర్ సచిన్ డాగా, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జన్ డాక్టర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్. మురళీ కృష్ణ, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ ఎ. చలపతిరావు, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ఆర్‌కె మహేష్ పాల్గొన్నారు.ఈసందర్భంగా కిమ్స్ ఐకాన్ ఎండీ డాక్టర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పదిమందికి కాలేయ మార్పిడి, వందమందికి పైగా మూత్రపిండాల మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా చేశామన్నారు. ఎపి జీవన్‌దాన్ కోఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు పాల్గొని, కిమ్స్ ఐకాన్ వైద్యబృందాన్ని అభినందించారు.

రేడియాలజిస్టులకు మూడు రోజుల శిక్షణ

ప్రజాశక్తి -మధురవాడ : రాష్ట్రంలోని రేడియాలజిస్టు వివిధ అంశాలపై మార్గదర్శకం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రేడియోలాజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ (ఏపిఐఆర్ఐఏ) దేశంలోనే మొదటిసారిగా యుకెకు చెందిన రాయల్ కాలేజ్ ఆఫ్ రేడియాలజిస్ట్స్ నిపుణులు డాక్టర్ రాదేష్ లాలం, డాక్టర్ హరుణ్ గుప్తా, డాక్టర్ యారోనెబెర్జెజ్, డాక్టర్ డానాబ్ దలిలి సహకారంతో మూడురోజులు శిక్షణనివ్వనున్నారు. శుక్రవారం జిమ్‌సర్‌లో ప్రో-వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ బి. గీతాంజలి శిక్షణను ప్రారంభించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రాయల్ కాలేజ్ ఆఫ్ రేడియాలజి సర్టిఫికేట్లను అందజేయనుంది. కార్యక్రమంలో ఏపిఐఆర్ఐఏ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎస్. గురుప్రసాద్, కార్యదర్శి డాక్టర్ బి. సురేష్, జిమ సర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ, ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ రామాజనేయులు, జిమర్ రేడియాలజీ విభాగ అధిపతి బి.కె. దుర్గాప్రసాద్, డాక్టర్ వివిఎల్ నరసింహరావు, గీతం కార్యదర్శి ఎమ్. భరద్వాజ పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టు బ్లూకోట్స్, ఆటో డ్రైవర్ల నిజాయితీ

ప్రజాశక్తి- కంచరపాలెం : హైదరాబాదు నుంచి విశాఖ వచ్చిన చిన్నముషిడివాడ చాణక్యనగర్‌కు చెందిన అల్లిబిల్లి భవానీ అనే మహిళ బస్సులో మూడు తులాల బంగారం, రూ.పదివేల నగదుతో మరిచిపోయిన బ్యాగ్‌ను తిరిగి ఆమెకు అప్పగించడం ద్వారా ఎయిర్‌పోర్టు బ్లూకోట్స్ పోలీసులు, ఆటోడ్రైవర్లు నిజాయితీ చాటుకున్నారు. బాధిత మహిళ బ్యాగ్‌పోయిన విషయాన్ని పోలీస్ కంట్రోల్‌రూంకు ఫోను చేసి ఫిర్యాదు చేయగా, అప్పటికే తమకు దొరికిన బ్యాగును ఆటోడ్రైవర్లు ఎయిర్‌పోర్టు పోలీసులకు అప్పగించగా, వారు బాధిత మహిళలకు సమాచారమిచ్చి అందజేశారు. బ్లూకోట్స్ సిబ్బంది నారాయణ, లక్ష్మణ్, ఆటోడ్రైవర్లు అప్పారావు, ఎల్లయ్యరాజులను సిఐ ప్రసాద్ అభినందించారు.

ముగిసిన నౌకాదళ అధికారుల శిక్షణ

ప్రజాశక్తి -మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నౌకాదళం అధికారులకు 'కార్యాలయ నిర్వహణ నాయకత్వ లక్షణాలు'పై ఐదు రోజుల మేనేజ్మెంట్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎమ్‌డిపి) శుక్రవారం ముగిసింది. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ అమిత్ భద్రా మాట్లాడుతూ క్రమశిక్షణ, నాయకత్వ పటిమకు మారుపేరైన భారత నౌకాదళం అధికారులకు పరిపాలనా పరంగా గమనించాల్సిన నూతన అంశాలపై గీతం నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణనిచ్చామన్నారు.కార్యక్రమ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.వి. ప్రసాద్ సీనియర్ ప్రొఫెసర్లు కె. అశోక్,.ప్రసాద్, డాక్టర్ బి. కృష్ణకుమారి రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి-కంచరపాలెం : గడపగడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు మెరుగుపరచడానికి కృషి చేస్తామని వైసిపి పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. 57 వ వార్డు కార్పొరేటర్ ముర్రు వాని నానాజీ ఆధ్వర్యంలో సాతేళపురం, వినాయకగుడి సచివాలయం ఏరియాలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ పుల్లి పూర్ణశ్రీ సురేష్‌యాదవ్, ఆడవారి శ్రీనివాసరావు, నమ్మి శ్రీను పాల్గొన్నారు

తడి, పొడి చెత్తపై అవగాహన

ప్రజాశక్తి-వేపగుంట : 93వ వార్డు దుర్గానగర్‌లో తడి పొడి చెత్త సేకరణపై జెడ్‌సి మల్లయ్య నాయుడు అవగాహన కల్పించారు. దోమల నివారణకు ప్రతిఒక్కరూ చర్యలు తీసుకోవాలని, లేకుంటే వ్యాధులు బారిన పడక తప్పదని హెచ్చరించారు.

నిర్వాసిత దళిత రైతులకు ఇళ్లు ఇవ్వాలి



ఎమ్మెల్యేముత్తంశెట్టికి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి పిఎం పాలెం: కొమ్మాది, బక్కన్నపాలెం, రేవళ్లపాలెం ప్రాంతంలో భూములు కోల్పోయిన పేద దళిత రైతులకు వెంటనే ఇల్లు ఇవ్వాలని సిపిఎం నేతలు కోరారు. ఈ మేరకు బాధిత రైతులతో కలిసి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇచ్చారు. 45ఏళ్ల క్రితం రైతులకు ఇచ్చిన భూములను ఎటువంటి పరిహారం ఇవ్వకుండా ఆరేళ్ల క్రితం తీసుకుని, వాటిల్లో జవహర్ నవోదయ పాఠశాల, పట్టుపరిశ్రమల కేంద్రం, వికలాంగుల ఐటిఐ, పోలీస్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారని, అయితే నేటికీ పరిహారంగానీ, ఇళ్లను గానీ కేటాయించలేదన్నారు. దీనిపై పలుమార్లు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇచ్చిన హామీ మేరకు నిర్మించిన హుదూద్ ఇళ్లను వీరికి కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు డి అప్పలరాజు, రైతులు సియ్యాద్రి పైడితల్లి, ఎస్ కనకరాజు, సియ్యాద్రి పోతురాజు, ఎస్ అప్పారావు, ఎస్ బంగారమ్మ, ఎస్ పైడమ్మ, జిఅచ్చన్న పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యాచకుడు దారుణ హత్య

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఒక బిచ్చగాడిని మరో బిచ్చగాడు హత్య చేసిన ఘటన గోపాలపట్నం రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. గురువారం అర్ధరాత్రి గోపాలపట్నం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో నిద్రించే స్థలం విషయమై ఇరువురి బిచ్చగాళ్ల మధ్య ఘర్షణ తలెత్తింది. ఈ క్రమంలో ఓ బిచ్చగాడిని మరో బిచ్చగాడు రాయితో మోది హతమార్చాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

151 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలో వేర్వేరు చోట్ల శుక్రవారం 151 కిలోల గంజాయి పట్టుబడింది. వివరాల్లోకి వెళితే.. కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని జ్ఞానాపురం బస్సు స్టాప్ వద్ద గంజాయి రవాణా జరుగుతోందన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడి చేసి జెండా చెట్టు వీధికి చెందిన ఎసురు రెడ్డి అనే సాధువును అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 1.1 కిలోల గంజాయిని, రూ.840 నగదును స్వాధీనం చేసుకున్నారు. అదే పోలీస్ స్టేషన్ పరిధిలో సాయిరాం నగర్ వద్ద అల్లూరి సీతారామరాజు జిల్లా, జికె వీధి ప్రాంతానికి చెందిన పాంగి మహేంద్రం, పాంగి రాజేంద్రలను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 10 కిలోల గంజాయి, 3 మొబైల్ ఫోన్లు, ఒక బైక్, రూ.2120 నగదును స్వాధీనం చేసుకున్నారు.

ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ పరిధిలోని డి-మార్ట్ వద్ద గంజాయి వ్యాపారం జరుగుతోందన్న సమాచారం మేరకు అనకాపల్లి జిల్లా చీడికాడ మండలానికి చెందిన గ్రంధి జగదీశ్, గుమ్మిలి కుమారిలను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 140 కిలోల గంజాయి, 2 మొబైల్ ఫోన్లు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆయా కేసుల వివరాలను అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ టాస్క్‌ఫోర్స్ త్రినాథ్‌రావు మీడియాకు వెల్లడించారు.

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి -పాయకరావుపేట:పాయకరావుపేట మండలం పెద్దిరాజుపాలెం గ్రామానికి చెందిన కుండల శ్రీను (31) గురువారం రాత్రి 10 గంటల సమయంలో తన ఇంటిలో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని సీఐ పి.అప్పలరాజు తెలిపారు. పోలీస్‌ల కథనం మేరకు..మృతుడుకి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు. అప్పులు బాధ తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అనుమానాస్పదంగా యువకుడు మృతి

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:నర్సీపట్నం, చింతపల్లి రహదారిలో జూనియర్ కళాశాల వద్ద ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. నర్సీపట్నం కలాసీ వీధికి చెందిన దిలీప్ యువకుడు చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందాడు. స్థానికులు సమాచారాన్ని పోలీసులకు అందజేశారు. నర్సీపట్నం టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇంటి వద్ద తగాదా పెట్టుకుని ఇంటి నుండి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మద్దిలపేటలో పొలంబడి

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని సింగనబంద పంచాయతీ, మద్దిలపేటలో శుక్రవారం వ్యవసాయ శాఖాధికారి బి.శివకోమలి ఆధ్వర్యంలో పొలంబడి నిర్వహించారు. పంట పొలాల్లో శత్రు, మిత్ర పురుగులను ఎలా గుర్తించవచ్చో రైతులకు వివరించారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం నగం రాయితీతో ఇచ్చే జీవన ఎరువులైన పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా(కెఆర్‌బి), అజోస్పిరిల్లం పిచికారీ చేయాలని సూచించారు. వీఎఎ హరీష్ పాల్గొన్నారు.



రైతులకు సూచనలు చేస్తున్న వ్యవసాయాధికారి శివకోమలి


ఉత్తర వైసిపి అభ్యర్థిగా మళ్లీ కెకె.రాజు!

- ఏడాదిన్నర ముందే వ్యూహాత్మకంగా ప్రకటన
- గెలిపించాలని పార్టీ క్యాడర్‌కు సిఎం జగన్ దిశానిర్దేశం

ప్రజాశక్తి- సీతమ్మధార : సార్వత్రిక ఎన్నికలకు మరో ఏడాదిన్నర గడువు ఉంది. రెండు రోజుల క్రితం తాడేపల్లిలో సిఎం జగన్ నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉత్తర నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా మళ్లీ కెకె.రాజును ప్రకటించారు. ఇప్పటినుంచే కేడరంతా సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ, రాజును గెలిపించాలని దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వ్యూహాత్మంగా తీసుకుంటున్న నిర్ణయంపై రాజు వర్గీయులు, పార్టీ కేడర్ హర్షం వ్యక్తం చేస్తుండగా, కొందరు ఆశావహులు మాత్రం అసంతృప్తికి గురయ్యారు.

2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చేతిలో స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన రాజు, వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో నియోజకవర్గంలో ప్రజలందరకీ చేరువలో ఉంటూ, అంతా తానై పార్టీని నడిపిస్తూ వస్తున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉత్సాహంతో పాల్గొని, ప్రజా సమస్యలను వింటూ, వాటి పరిష్కాఆరనికి చొరవ చూపిస్తున్నారు. తరచూ ప్రత్యేక గ్రీవెన్స్‌ను నిర్వహిస్తూ, సమస్యల పరిష్కారానికి చొరవ చూపిస్తున్నారు. పార్టీ, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి నియోజకవర్గంలో అన్నీ తానే సమన్వయం చేస్తూ విజయవంతంగా నిర్వహిస్తూ అటు నియోజకవర్గ ప్రజల నోటిలో నాలుకలా, పార్టీ అధిష్టానం దృష్టిలో చిత్తశుద్ధి కలిగిన నాయకునిగా గుర్తింపు పొందాడు.

ఉత్తర ఎమ్మెల్యేగా గెలిచిన టిడిపి నేత గంటా శ్రీనివాసరావు స్తబ్దతగా ఉండడం అటు ఆ పార్టీలోనూ, ప్రజల్లోనూ అసంతృప్తి కనిపిస్తోంది. అదే సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓడిపోయినప్పటికీ, కెకె.రాజు నిత్యంలో ప్రజల్లోనే వుంటూ, వారితో మమేకమై ముందుకు సాగడం కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా చర్యలు చేపడుతూ, ముందుకు సాగుతున్నాడు. మొన్న జరిగిన జివిఎంసి ఎన్నికల్లోనూ 17వార్డులకు గాను 15చోట్ల గెలుపొందడం, డిప్యూటీ మేయర్, స్టాండింగ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్లు వంటి జివిఎంసి పరిధిలోని పలు పోస్టులతోపాటు, నామినేటెడ్ పదవుల్లో నియోజకవర్గ పరిధిలోని నేతలకు అవకాశం కల్పించడం ద్వారా నియోజకవర్గంలో వైసిపి బలాన్ని పెంచుకుంటూ వచ్చారు. విపక్షనేత చంద్రబాబు విశాఖ పర్యటనను


ముఖ్యమంత్రి జగన్‌తో కెకె.రాజు, పక్కనే ఎమ్మెల్యే ముత్తంశెట్టి

అడ్డుకోవడంలో కీలకపాత్ర పోషించడం, విపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా తిప్పికొట్టడం వంటి చర్యలతో పార్టీ అధిష్టానంతోపాటు నియోజకవర్గ ప్రజల దృష్టిలో సరైన నేతగా గుర్తింపుపొందాడు. గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రస్థాయిలోనే మొదటిరెండుస్థానాల్లో ఉండడం వంటి కారణాలు కూడా అందరికంటే ముందుగానే ఎమ్మెల్యే అభ్యర్థిగా రాజు పేరును ఖరారు చేయడానికి కారణాలుగా చెబుతున్నారు. మొత్తానికి రాజు అభ్యర్థిత్వం ఖరారైందని సమాచారంతో ఉత్తర వైసిపిలో మంచి జోష్ కనిపిస్తోందని చెప్పొచ్చు.

దంత వైద్య పట్టభద్రులకు అభినందన


పట్టాలు అందుకున్న గ్రాడ్యుయేట్ డెంటల్ విద్యార్థులు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక సంగివలస, అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కాన్వొకేషన్‌లో 2017 బ్యాచ్‌లో పట్టభద్రులైన 76 మంది విద్యార్థులకు వైద్యపట్టాలను అందజేసి, అభినందించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ పివివి సూర్య నారాయణ రాజు మాట్లాడుతూ, దంత వైద్యంలో వస్తున్న ఆధునిక, సాంకేతికత పద్ధతులపైనా, మార్పులపైనా ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకుని, దానికి అనుగుణంగా వృత్తి నిర్వహణలో పని పద్ధతులను మెరుగుపర్చుకోవాలని సూచించారు. అనిల్ నీరుకొండ ఎడ్యుకేషనల్ సొసైటీ జనరల్ సెక్రెటరీ డిజె భరత్‌రెడ్డి, సిఇఒ నిరంజన్‌కుమార్, దంత వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీకృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ కె కృష్ణమూర్తి , వైద్య, ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ రాధామాధవ్ త్రిపాఠి, డాక్టర్ కె రామకృష్ణ, సీబా ఫ్రాన్సిస్, దంత వైద్య విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు ఉక్కు ఉద్యమంపై పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-ఉక్కునగరం : కర్నూలుకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్, కవి చౌశా ఉక్కు ఉద్యమం మీద సుమారు 80 కవితలు రచించారు. వారి సొంత ఖర్చులతో పుస్తకాలు అచ్చు వేయించారు. శనివారం ఉదయం 11గంటలకు దీక్షా శిబిరం వద్ద ఈ పుస్తకావిష్కరణ చేయనున్నారు. అనంతరం కొంతమంది ప్రముఖ రచయితలతో సమీక్ష జరగనుంది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్. శర్మతోపాటు మాటూరి శ్రీనివాస్, సాంబమూర్తి వంటి రచయితలు, పోరాట కమిటీ నాయకులు పాల్గొంటారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిట విజ్ఞప్తి చేసింది.

బాలికా విద్యకు హెచ్‌పిసిఎల్ ప్రోత్సాహం


కిట్‌లు అందజేస్తున్న హెచ్‌పిసిఎల్ అధికారి భారతి

ప్రజాశక్తి ములగాడ: బాలికా విద్యకు హెచ్‌పిసిఎల్ తనవంతు ప్రోత్సాహాన్ని అందిస్తుందని సంస్థ ఎల్ సిజిఎం (హెచ్‌ఆర్) కె.నగేష్ అన్నారు. హెచ్‌పిసిఎల్ నాన్హికలి ప్రాజెక్ట్ లో భాగంగా పలు స్వచ్ఛంద సంస్థలు గుర్తించిన మల్కాపురం జివిఎంసి పాఠశాలలో 215 మంది, శ్రీహరిపురంలో 133మంది, ములగాడలో 26 మంది మొత్తంగా 374 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ వస్తువులు, స్వెర్టర్, రెయిన్‌కోట్, బ్యాగ్‌లతో కూడిన కిట్‌ను బహుకరించారు.

జివిఎంసి కాంట్రాక్టు వర్కర్ల మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - భీమునిపట్నం : ఈ నెల 26,27 తేదీల్లో విశాఖ నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరగనున్న జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) 10వ మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి వెంకటరెడ్డి కార్మికులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం భీమిలిలో యూనియన్ నాయకులు ఆర్ఎస్ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన జోన్ సభలో ప్రధాన కార్యదర్శి ఎంవి ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ భీమిలి జోన్ గౌరవాధ్యక్షులుగా ఆర్ఎస్ఎన్ మూర్తి, అధ్యక్షులుగా జి సురేష్, కార్యదర్శిగా బి రాజు, కోశాధికారిగా అప్పలరాజు, ఉపాధ్యక్షులుగా రాము, రాజేష్, సహాయ కార్యదర్శులుగా వి రామారావు,సునీత, రాంబాబులను ఎన్నుకున్నారు..

స్టీల్ త్రిఫ్ట్ సొసైటీలో ఘనంగా సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ 69వ అఖిల భారత సహకార వారోత్సవాలను సొసైటీ ఉపాధ్యక్షులు కె.ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. కార్యాలయం ఆవరణలో సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సహకార రంగంలో పని చేస్తున్న సహకార వాదులు, సిబ్బంది, సంఘసభ్యులకు వారోత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథి సహకార యూనియన్ లెక్చరర్ జి.సోమేశ్వరరావు మాట్లాడుతూ సహకార ఉద్యమాభివద్ధికి దోహదపడే దిశగా భవిష్యత్ కార్యచరణ ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. సహకార జెండా విశిష్టతను తెలియ జేస్తూ సహకార గీతం ఆలపించారు. కార్యక్రమంలో కార్యదర్శి డి. శ్రీరామ చంద్రమూర్తి డైరక్టర్స్, కె.శ్రీనివాస్, లాలు భూక్య, మాజీ డైరక్టర్ వై.వైకుంఠరావు, కోపరేటివ్ సోర్స్ అధ్యక్షులు జగదీష్ డైరక్టర్ ఎ.వి.ఎస్. సత్యనారాయణ, సొసైటీ సీనియర్ మేనేజర్ s.దామోదర్ రెడ్డి, కోపరేటివ్ స్టోర్స్ బిజినెస్ మేనేజర్ బంగారాజు ,ఐ.అప్పారావు పాల్గొన్నారు. డైరక్టర్ ఎమ్.వి.రమణ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.



సహకార పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆనందకుమార్

26వ వార్డులో వీధిదీపాల ఏర్పాటు

ప్రజాశక్తి- సీతమ్మధార : ప్రజల నుంచి వచ్చిన అభ్యర్ధనల మేరకు జివిఎంసి అధికారుల స హకారంతో 26వ వార్డు శంకరమఠం నుండి శంకువానిపాలెం వెళ్లే మార్గంలో వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు టిడిపికి చెందిన వార్డు కార్పొరేటర్ టిడిపి ముక్క శ్రావణి తెలిపారు. కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షుడు ముక్క కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

శాస్త్రీయ అవగాహనతో అభివృద్ధి


విద్యార్థులకు జ్ఞాపికలు అందిస్తున్న మురళీధర్, తదితరులు

ప్రజాశక్తి -పిఎం పాలెం: శాస్త్రీయ అవగాహనతో అభివృద్ధి చేయాలన్నదే జన విజ్ఞాన వేదిక కార్యక్రమాల లక్ష్యమనిజెవివి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మురళీధర్ అన్నారు. శుక్రవారం జెవివి ఆధ్వర్యంలో చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్సు సంబరాలు నిర్వహించారు. మధురవాడ పరిధిలోని 12పాఠశాలల నుంచి ఎంపికైన 45మంది విద్యార్థులు ఈ మండలస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. . ఈ పోటీలలో పిఎం.పాలెం సృజన స్కూలు విద్యార్థులు మొదటిస్థానంలో నిలిచారు. పోటీల్లో ప్రతిభ చూపిన ఐదు బృందాలను ఎంపిక చేసి వచ్చేనెల 11న జరిగే జిల్లాస్థాయి పోటీలకు పంపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజబాబు, జెవివి జోనల్ బాధ్యులు బోరా అప్పలరెడ్డి, పసుమర్తి రఘురామ్, శివ పాల్గొన్నారు. మొదటి మూడుస్థానాల్లో నిలిచిన వారికి జ్ఞాపికలు అందజేశారు.

అభివృద్ధి చేయాలని ఆరాటం!

- సేవాభావంతోనే సర్పంచ్‌గా అవకాశం
- అనుకూలించని పరిస్థితులు
- ఒక్కొక్కటిగా సమస్యల పరిష్కారం
- ప్రభుత్వ సహకారం కోసం ఎదురుచూపు
- రామవరం సర్పంచ్ ఎర్ర పైడిరాజు

ప్రజాశక్తి- అనందపురం : ఇంజినీరింగ్ పట్టభద్రుడైన యువకుడు, కరోనా కష్టకాలంలో గ్రామస్తులకు ముఖ్యంగా పేదలకు విశేష సేవలు అందించిన సేవాతత్పరుడు. దీంతో ఎటువంటి రాజకీయ నేపథ్యం, పలుకుబడి లేనప్పటికీ, ప్రజాసమస్యల పట్ల అతనికి ఉన్న చొరవ, చిత్తశుద్ధిని చూసి, ఇలాంటి వ్యక్తి సర్పంచ్ అయితే పంచాయతీని అభివృద్ధి చేస్తాడని, సమస్యలను పరిష్కరిస్తాడని గ్రామస్తులంతా ఎంతో నమ్మకంగా సర్పంచ్‌గా గెలిపించారు. ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగానే అభివృద్ధిపై తనకున్న తపనతో ముందుకు సాగుతూ, ప్రతికూల పరిస్థితుల్లోనూ ఒక్కటొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. అతడే... మండల కేంద్రంతోపాటు అభివృద్ధికీ దూరంగా ఉన్న రామవరం పంచాయతీ సర్పంచ్, బిటెక్ పట్టభద్రుడు ఎర్ర పైడిరాజు.



అభివృద్ధికి ఆమడ దూరంలో రామవరం

మండల కేంద్రానికి దూరంలో ఉన్న రామవరం అభివృద్ధిలోనూ వెనుకబడి ఉందని గ్రామ సర్పంచ్ ఎర్ర పైడిరాజు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. 1075 మంది ఓటర్లున్న రామవరంలో ప్రధాన సమస్య గండిగుండం హైవే రోడ్డు నుంచి రామవరం వరకు సుమారు ఏడు కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా శిథిలమై, ప్రయాణసంకటంగా ఉంది. మరోవైపు ప్రపంచమంతా 5జీ టెక్నాలజీతో ముందుకు దూసుకుపోతూ, ప్రతి చిన్న విషయానికి బయోమెట్రిక్, ఆన్‌లైన్ సేవలపైనే ఆధారపడుతుంటే, రామవరంలో మాత్రం సాదారణ సెల్‌సిగ్నల్స్ లేక గ్రామస్తులు బయట ప్రపంచానికి దూరంగా ఇబ్బంది పడుతున్నారు. దీంతో సర్పంచ్ కాకముందే పైడిరాజు, ఎయిర్‌టెల్ ఫైబర్ నెట్‌వర్క్ ప్రతినిధులతో మాట్లాడి, అప్పట్లోనే తన సొంత నిధులతో


పంచాయతీ కార్యాలయం, సర్పంచ్ పైడిరాజు

ఫైబర్ నెట్ కనెక్షన్లు రప్పించి, కొంతమేర సిగ్నల్స్ సమస్య పరిష్కరించాడు. దీంతో గండిగుండం రోడ్డుకు వెళ్లి రేషన్‌కు బయోమెట్రిక్, ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులు ఫింగర్ ప్రింట్ వేసే పరిస్థితులను నుంచి కొంత ఉపశమనం కలిగించాడు. రామవరం, గంగసాని అగ్రహారం, ఎర్రవానిపాలెం, గోరింట, బంటు మెరక, కొలవానిపాలెం గ్రామాలలో సెల్‌సిగ్నల్స్ లేక పలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నాడు. పంచాయితీ అభివృద్ధికి తగినన్ని నిధులు లేక చేతులు ముడుచుకు కూర్చోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్పందించి, రామవరం అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్‌తోపాటు, గ్రామస్తులు కోరుతున్నారు.

సైన్స్‌తో మూఢనమ్మకాలకు చెక్

ఘనంగా మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు

ప్రజాశక్తి-అనకాపల్లి

మూఢనమ్మకాలను ప్రజల నుంచి దూరం చేసేందుకు జన విజ్ఞాన వేదిక ఎంతో కషి చేస్తుందని, సైన్స్ ద్వారా మూఢనమ్మకాలకు చెక్ పెట్టవచ్చని జెవివి నాయకులు త్రిమూర్తులురెడ్డి, బొప్పే ఉమామహేశ్వర రావు, బి.నూకేష్, గంట శ్రీరామ్ అన్నారు. స్థానిక జీవీఎంసీ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏపీ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు-2022 నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞాన ఫలితాలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం రుధిర రాణి మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించేందుకు చెకుముకి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పరీక్షల్లో 80 మంది పాల్గొన్నారు. వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ పరీక్షలో నాలుగు బృందాలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. జిల్లాస్థాయి పరీక్షలు డిసెంబర్ 10, 11 తేదీల్లో జరుగుతాయని జెవిసి నాయకులు తెలిపారు.

విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి

అచ్యుతాపురం : విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ రామ్‌కుమార్ పిలుపునిచ్చారు. జెవివి మండల కమిటీ ఆధ్వర్యంలో అచ్చుతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మండల స్థాయి చెకుముకి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మనిషి జీవితమంతా సైన్స్‌తో ముడిపడి ఉందన్నారు. నిత్యజీవితంలో సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని వ్యక్తిగతంగా, సామాజిక పరంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని చెప్పారు. జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు మారిశెట్టి వెంకట అప్పారావు మాట్లాడుతూ సైన్స్ పట్ల అవగాహన పెంచేలా ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. ఈ చెకుముకి పోటీలలో 66 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. జెడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎం కెఎస్.శాస్త్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



చెకుముకి పోటీల్లో రాణించిన విద్యార్థులతో జెవివి నాయకులు



ఆందోళనలో పాల్గొన్న 8 గ్రామాల నేవీ నిర్వాసితులు

19వ రోజుకు నేవీ నిర్వాసితుల ఆందోళన

ప్రజాశక్తి -రాంబిల్లి

నేవల్ బేస్ నిర్వాసితులు చేపట్టిన ఆందోళన 19వ రోజుకు చేరింది. శుక్రవారం నేవీ మెయిన్ గేట్ ముందు రోడ్డుపై బైఠాయించి వేలాదిమంది నిర్వాసితులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎనిమిది గ్రామాల పెద్దలు మాట్లాడుతూ నేవీ గేట్లు వెంటనే తీయాలని, ఆధార్ కార్డు ఆధారంతో లోపలకు పంపించాలని, జెట్టీ నిర్మాణం చేయాలని, పెండింగ్ ప్యాకేజీలు క్లియర్ చేయాలని, మగవాళ్లతో సమానంగా మహిళలకు ప్యాకేజీ ఇవ్వాలని, నేవల్ బేస్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

నేడు ఐసిఇయు విశాఖ డివిజన్ 48వ మహాసభ

ప్రజాశక్తి- అనకాపల్లి

ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐసిఇయు) విశాఖ డివిజన్ 48వ మహాసభకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు యూనియన్ అనకాపల్లి శాఖ అధ్యక్షులు గొంతిన రంగబాబు తెలిపారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక గవరపాలెం క్రిరి రమేష్ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరగనున్న ఈ మహాసభకు అఖిలభారత జీవిత బీమా ఉద్యోగుల సమాఖ్య నాయకులు బిఎస్.రవి, జోనల్ ప్రధాన కార్యదర్శి టివిఎస్ఎన్ రవీంద్రనాథ్ హాజరవుతారని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న జీవిత బీమా సంస్థను పరిరక్షించాలని, ఐఆర్‌డిఎ ద్వారా జీవిత బీమా ఏజెంట్లపై జరుగుతున్న దాడులను ఆపాలని, ఎల్ఐసిలో ఐఒపిని 3.5 శాతానికి పరిమితం చేయాలని, ఎల్ఐసి ప్రీమియంపై జీఎస్టీ రద్దు చేయాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగించాలని, ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణ ఆపాలని, పిఎస్‌యులో ప్రభుత్వ వాటాల ఉపసంహరణ నిలిపివేయాలని, నూతన లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని తదితర అంశాలపై ఈ మహాసభలో చర్చించనున్నట్లు చెప్పారు. విశాఖ డివిజన్ బీమా ఉద్యోగులంతా పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి ఆడారి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి ఎన్‌కె.శాస్త్రి, నాయకులు పాల్గొన్నారు.

జప్తు చేసిన వాహనాలకు 23న బహిరంగ వేలం : ఎస్‌పి గౌతమిశాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 23న బహిరంగ వేలం వేయనున్నట్టు జిల్లా ఎస్పీ గౌతమి శాలి తెలిపారు. స్థానిక విలేకరులతో శుక్రవారం ఆమె మాట్లాడుతూ స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో జిల్లా అదనపు ఎస్పీ, సెబ్ జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్, అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్ పర్యవేక్షణలో 126 ద్విచక్ర వాహనాలు, 12 ఆటోలు, ఒక కారు ఎంవిఐ నిర్ధారించిన ధర నుంచి బహిరంగ వేలం వేస్తామన్నారు. వేలంలో పాల్గొనదల్చినవారు రూ.5 వేలు ధరావత్తు చెల్లించాలని, వేలం పాటలో వాహనాలు పొందని వారికి వేలం ప్రక్రియ అనంతరం ఆ సొమ్ము వాపసు చేస్తామని తెలిపారు.



ఘనంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు



యువజనోత్సవాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అందజేసిన మెమెంటోలు

ప్రజాశక్తి- అనకాపల్లి

రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజనోత్సవాలు శుక్రవారం స్థానిక మున్సిపల్ స్టేడియంలో ఘనంగా జరిగాయి. జిల్లాలోని పలు హైస్కూళ్లు, కళాశాలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. వక్తృత్వ, కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు, హార్మోనియం, మిమిక్రీ, ఫ్యాన్సీ డ్రెస్, ఆధునిక గీతం, ఆధునిక నృత్యం, క్విజ్, పెయింటింగ్, గ్రూపు డిస్కషన్ వంటి 13 ఈవెంట్స్ ప్రదర్శించారు. ఈ ఉత్సవాలను ప్రారంభించిన స్థానిక ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి మాట్లాడుతూ నేటి యువత ఎంతో మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నారని, వీటిని అధిగమించేందుకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె తిలకించారు. కార్యక్రమంలో సెట్విస్ సీఈవో నాగేశ్వరరావు, డిపిఆర్ఓ సాయిబాబా, నెహ్రూ యువ కేంద్రం కో-ఆర్డినేటర్ మహేష్, జిల్లా క్రీడల శాఖ అధికారి సూర్యనారాయణ, వైసిపి నాయకులు ఆళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గొన్న కళాశాల సెక్రటరీ హేమచంద్రనాయుడు

విద్యార్థికి లక్ష్యం కీలకం

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని ఇ.మర్రిపాలెం గొన్న కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబిఎ, బిటెక్, డిప్లొమా, బిపిడి విద్యార్థులకు శుక్రవారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గొన్న కళాశాల సెక్రటరీ హేమచంద్ర నాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ ఒక లక్ష్యం ఉండాలని, దానిని నెరవేర్చుకోవడానికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వించే స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో గొన్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పిఎస్ఎన్ మూర్తి, విభాగ అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న పీలా

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక గవరపాలెంలో ప్రసిద్ధిగాంచిన పీలావారి గౌరీ పరమేశ్వరులను మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆలయ కమిటీ ఆయన్ను ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ మళ్ల సురేంద్ర, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు బిఎస్ ఎంకె జోగినాయుడు, మళ్ల శ్రీరాములు, కొణతాల నూక నాయుడు, మారిశెట్టి జగన్నాథరావు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి

పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ రవి పఠాన్ శెట్టి ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎస్ఐ అనుమతి పొందిన యంత్ర సామాగ్రిని వినియోగించాలన్నారు. అచ్యుతాపురం పారిశ్రామికవాడలో అత్యాధునిక అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని, సిఎస్ఆర్ నిధులతో దానిని నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. పరవాడ ఫార్మాసిటీ హబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ఆరు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు. అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌కు బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిశ్రమల అధికారి శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో 25 పరిశ్రమలకు ఆరు కోట్ల 80 లక్షలు ప్రోత్సాహకాలు ఇచ్చినట్టు తెలిపారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రతినిధి కృష్ణన్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఐఎస్ఐ ప్రమాణాలు వివరించారు. సమావేశంలో జెసి కల్పనా కుమారి, డిఆర్ఓ వెంకటరమణ, ఎంఎస్ఎంఇ డైరెక్టర్ నదియా, డిఆర్డిఏ పిడి లక్ష్మీపతి, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, జిల్లా వ్యవసాయ అధికారి లీలావతి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేష్, జిల్లా భూగర్భ జల అధికారి శ్రీనివాస్, జిల్లా అగ్నిమాపక దళ అధికారి లక్ష్మణ స్వామి, విఎంఆర్‌డిఏ మేనేజర్ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రవి, చిత్రంలో జెసి కల్పనాకుమారి

భూ సమస్యల పరిష్కారానికి మొబైల్ కోర్టు

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని అమృతపురం పంచాయితీ శివారు చింతగట్ల అగ్రహారం గ్రామంలో భూ సమస్యల పరిష్కారానికి మొబైల్ కోర్టు ఏర్పాటు చేశారు. శుక్రవారం ఈ భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను డిప్యూటీ తహసీల్దార్ వెంకట్ స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికైన విద్యార్థులు

జిల్లా బ్యాడ్మింటన్ జట్టుకు 17 మంది ఎంపిక

ప్రజాశక్తి-అచ్చుతాపురం : నునపర్తి శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ, వివిధ స్కూళ్లలో చదువుతున్న సుమారు 17 మంది బాల బాలికలు బాల్ బాడ్మింటన్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. రావికమతం మండలం టి.అర్జాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన అనకాపల్లి జిల్లాస్థాయి అండర్- 14, అండర్ -17 బాల బాలికల బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్‌లో ఈ ఎంపిక జరిగింది. వీరంతా త్వరలో జరగబోయే ఉమ్మడి విశాఖ జిల్లా సెలక్షన్స్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. వీరిని ఎపి స్పోర్ట్స్ షాప్ డైరెక్టర్ జొన్నాడ రమణమ్మ శ్రీను, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.శేఖర్, బి.అన్నాజీరావు, బి. అప్పలనాయుడు , రమేష్ నాయుడు, మండల బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు గొంప నరసింహనాయుడు తదితరులు అభినందించారు.



మాట్లాడుతున్న ప్రభావతి

సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సబ్బవరం : డిసెంబర్ 19, 20 తేదీల్లో అచ్యుతాపురంలో జరగనున్న సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, స్కీమ్ వర్కర్ల సమస్యలపై ఈ మహాసభలో చర్చించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఉప్పాడ సత్యవతి, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు ప్రాధాన్యత

అధికారులకు కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి ఆదేశం

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ రవి పఠాన్ శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన జిల్లా వ్యవసాయ మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. రైతుకు ఆయా సీజన్లో అవసరమైన సామాగ్రిని సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల పరిధిలో పది నుంచి 50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేపట్టి మార్కెటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు చిక్కాల రామారావు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా మరిన్ని శిక్షణలు ఇవ్వాలన్నారు. రబీలో రైతులకు విత్తనాల కొరత లేకుండా చూడాలని కోరగా, విత్తనాల కొరత లేదని అధికారులు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి లీలావతి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు గంగునాయుడు, సూరి అప్పారావు, రాంబాబు, మత్స్య, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

'అర్హులందరికీ సంక్షేమ పథకాలు'

ప్రజాశక్తి-అనకాపల్లి : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం అందిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. మండలంలోని దిబ్బపాలెం గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాడు-నేడు కింద రూ.65 లక్షలతో హైస్కూల్ భవన నిర్మాణం, రూ.17 లక్షలతో ప్రాథమిక పాఠశాలలో పనులు, రూ.28.10 లక్షలతో జల్ జీవన్ మిషన్ పైపులైన్ పనులు, రూ.20 లక్షలతో మరిడిమాంబ కమ్యూనిటీ భవనం, రూ.6.70 లక్షలతో పంచాయితీ భవన మరమ్మతు పనులను ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొర్లి సూరిబాబు, వైసిపి నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, మళ్ల బుల్లిబాబు, పలక రవి, సర్పంచ్ పీలా ఉష అప్పారావు, ఉప సర్పంచ్ దేవి కృష్ణ, ఎంపిటిసి సభ్యురాలు పెద్దాడ అచ్చియమ్మ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : సామాజిక న్యాయం దిశగా వైసిపి ప్రభుత్వ పరిపాలన చేస్తుందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని మారేపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని చేనులపాలెం గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

యలమంచిలి రూరల్ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని స్థానిక ఎమ్మెల్యే యువి.రమణమూర్తి రాజు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం మండలంలోని కొక్కిరాపల్లి సచివాలయ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ ఉప్పలపాటి సుకుమార్ వర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, ఎంపిపి బొద్దపు గోవిందు, వైసిపి పట్టణ నాయకులు బొద్దపు ఎర్రయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

పంటల గిట్టుబాటు ధర చట్టం తేవాలి

- 23న విశాఖలో వ్యవసాయ సదస్సు
- ఏపి కౌలు రైతు సంఘం నేతలు బాలకృష్ణ, తేలయ్యబాబు



మాట్లాడుతున్న బాలకృష్ణ, చిత్రంలో తేలయ్యబాబు

ప్రజాశక్తి -అనకాపల్లి

అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి అమలు కోసం సమగ్ర చట్టం తేవాలని ఏపీ కౌలు రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.బాలకృష్ణ, కోశాధికారి తేలయ్య బాబు డిమాండ్ చేశారు. స్థానిక దొడ్డి రాము నాయుడు కార్మిక కర్షక నిలయంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. భూ యజమాని ఆమోదంతో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఈ క్రాప్ ఆధారంగా రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్ట పరిహారం ఇవ్వాలని ఇటీవల జరిగిన సంఘం జిల్లా మహాసభ తీర్మానం చేసినట్లు చెప్పారు. ఈ డిమాండ్ల సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. జిల్లాలో ఉన్న సహకార చక్కెర కర్మాగారాలను ఆధునికీకరించి క్రషింగ్ జరిపి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నల్లబెల్లంపై ఆంక్షలకు సంబంధించి జీవోలు రద్దు చేయాలని, ఇప్పటికే నల్ల బెల్లం పేరుతో రైతులు, వ్యాపారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. జిల్లాలో పేదల సాగులో ఉన్న బంజరు, పోరంబోకు భూములకు పట్టాలు ఇవ్వాలని, అనర్హులైన పాలక పార్టీ నేతల దురాక్రమణలో ఉన్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆయా గ్రామాల్లోని పేదలకు పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు మోటార్లకు మీటర్లు బిగించే ప్రతిపాదన విరమించాలన్నారు. ఈ నెల 23న విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగే వ్యవసాయ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

పేదల సొంతింటి కల నిజం చేయడమే లక్ష్యం

రాష్ట్ర మంత్రి అమర్నాథ్



మాట్లాడుతున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్

ప్రజాశక్తి-అనకాపల్లి

పేదవారి సొంత ఇంటి కల నిజం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఇళ్లను నిర్మిస్తున్నారని రాష్ట్ర పరిశ్రమలు, ఐటిశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మండలంలోని కోడూరు పంచాయితీలో 1300 జగనన్న ఇళ్లు నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో 1 లక్ష 40 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్ల నిర్మాణాలను చేపట్టామని, ఇందులో అనకాపల్లి జోన్‌లో 6 వేలు ఇళ్ళు ఉన్నాయని చెప్పారు. 6 నుంచి 8 నెలల వ్యవధిలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రవి పఠాన్ శెట్టి, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, కార్పొరేటర్లు మందపాటి సునీత, పీల సౌజన్య రాంబాబు, కొణతాల నీలిమ భాస్కర్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసిపి నాయకులు మందపాటి జానకి రామరాజు, దంతులూరి దిలీప్‌కుమార్, మళ్ల బుల్లిబాబు, పలక రవి, దంతులూరు శ్రీధర్ రాజు, గ్రామ సర్పంచ్ సేనాపతి లక్ష్మి శ్రీనివాస్, తహశీల్దారు గంగాధర్ రావు పాల్గొన్నారు.

'వైసిపి అరాచకాలను ఎండగట్టండి'



ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పివిజి.కుమార్, రామానాయుడు

ప్రజాశక్తి-దేవరాపల్లి : వైసిపి చేస్తున్న అరాచకాలను గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రతి కార్యకర్త ఎండగట్టాలని టిడిపి మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు నాడగల కృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని తిమిరంలో శుక్రవారం టిడిపి మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముందుగా ఎన్టీ రామారావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి ఇద్దరు గజదొంగలు రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని ఆరోపించారు. టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిజి.కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పార్టీని గెలిపించుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మాట్లాడుతూ తప్పులు అందరూ చేస్తామని, సర్దుకుపోవాలని, ఎటువంటి గ్రూపులు లేకుండా అందరూ ఒకే తాటిపై నడవాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, టిడిపి నాయకులు చర్చాన సూర్యనారాయణ, సాంబమూర్తి, ఈశ్వరరావు, చల్ల నానాజీ, పోతల పాత్రునాయుడు, గురుపోటు నరసింహమూర్తి, కోమర బాబురావు, బండారు రామారావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

మల్లునాయుడుపాలెంలో జాబ్ మేళా

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని మల్లునాయుడు పాలెంలో ప్రథమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాను స్థానిక సర్పంచ్ బోను దేముడమ్మ గంగునాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా బోను గంగునాయుడు మాట్లాడుతూ గ్రామంలో పదో తరగతి పాస్/ఫెయిల్ అయిన 18-30 సంవత్సరాల యువతీ యువకులకు జనరల్ నర్సింగ్ కోర్స్, ఆటో మొటివ్ కారు మెకానిక్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి, వారికి ఉపాధి అవకాశాలను కల్పించడానికి ఈ మేళా నిర్వహించినట్లు చెప్పారు. ప్రథమ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎల్.ఉషారాణి మాట్లాడుతూ శిక్షణ అనంతరం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ రేవతి, ప్రమిత పాల్గొన్నారు.

మంత్రి ఇలాకాలో భూకబ్జాలపై సిబిఐ విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి- అనకాపల్లి

రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇలాకాలో భూకబ్జాలకు హద్దే లేకుండా పోయిందని, దీనిపై తక్షణమే సిబిఐ విచారణ చేపట్టాలని టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కశింకోట మండలం బయ్యవరం రెవెన్యూ పరిధి విస్సన్నపేటలో సర్వేనెంబర్ 195/2లో ప్రభుత్వ భూములు కబ్జా చేసి కొండలు పిండి చేసి అక్రమంగా గ్రావెల్‌ను రవాణా చేస్తున్నారని ఆరోపించారు. వాగులు, గోర్జులు కప్పి రహదారులు నిర్మాణం చేపట్టడంపై ఆర్‌డిఒ నివేదికను ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించారు. జమదులపాలెం సర్వేనెంబర్ 195/2లో 300 ఎకరాల డి.పట్టా భూముల్లో ఇప్పటికే 100 ఎకరాలను జిరాయితీ భూములుగా రెవెన్యూ రికార్డుల్లో మార్పు చేశారని, మిగిలిన 200 ఎకరాల భూములను కూడా మార్చే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారమంతా కశింకోట తహశీల్దారు కార్యాలయంలో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ఉందని పేర్కొన్నారు. సదరు భూముల్లో 239 జీడి మామిడి చెట్లను కొడితే అధికారులు నోరు మెదపకపోవడం, కేసులు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఆర్టీవో చిన్నికృష్ణ ఆధ్వర్యంలో 5.30 ఎకరాల్లో అక్రమాలు జరిగినట్టు తేల్చి ఆ భూముల్లో ప్రభుత్వ భూమిగా బోర్డు పెట్టి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా మంత్రి అమర్నాథ్ తన నిజాయితీని నిరూపించేందుకు సిబిఐతో విచారణ చేయించాలని, ఆ భూములను ఎస్సీ, ఎస్టీ నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఉగ్గిన రమణమూర్తి, కడిమిశెట్టి నరసింగరావు, ధనాల విష్ణు చౌదరి, బాబర్ పాల్గొన్నారు.



మానవహారంలో పాల్గొన్న మహిళా సమైఖ్య సభ్యులు

రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి- కశింకోట : రహదారులు, ప్రయాణికుల భద్రతపై మండలంలోని తీడా మెయిన్ రోడ్డులో శుక్రవారం అవగాహన ర్యాలీ, మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిరికి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జి.శ్రీదేవి, మండల మహిళ సమాఖ్య అధ్యక్షులు కె.అరుణ, ఎఎన్ఎం రమణమ్మ, సిఆర్‌పి రమణ పాల్గొన్నారు.

పడమటమ్మను దర్శించుకున్న రత్నాకర్

ప్రజాశక్తి -కశింకోట : పడమటమ్మ అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా వైసిపి అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ శుక్రవారం అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. కమిటీ పెద్దలు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు, దాసరి బాబు, సిద్దిరెడ్డి శ్రీను, గుండాబత్తుల అచ్యుతరావు, అడ్వకేట్ భాస్కర్‌రావు తదితరులు రత్నాకర్‌ను సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో వేగి దొరబాబు, వేగి తారకేష్, దాడి కృష్ణ, పీర్, ఎల్లపు శ్రీనివాస్, వేగి పవన్ కుమార్, రేబాక ఇంద్ర కుమార్, నాయుడు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : ఈ నెల 26, 27, 28 తేదీలలో రాజమండ్రిలో జరగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహాసభ పోస్టర్‌ను శుక్రవారం దిబ్బిడిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును వైసిపి ప్రభుత్వం నిలుపుదల చేయడం అన్యాయమన్నారు. శ్రీకృష్ణ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వియ్యపు రాము, బర్నికాన దేముళ్లు, రాజు, అప్పలనాయుడు, పాల్గొన్నారు.

20 నుంచి ఉచిత యోగా శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-మునగపాక రూరల్ : ఈనెల 20 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు ఉచిత యోగా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగ సమితి నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 రోజులపాటు యోగా గురువు పెంటకోట రామకృష్ణ సమక్షంలో బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులతో పాటు అధిక బరువు, కీళ్ల నొప్పులు, గుండె సంబంధిత వ్యాధుల నివారణకు యోగాలో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.300 చెల్లించి పాల్గొనవచ్చని తెలిపారు.

రహదారి భద్రతపై అవగాహన



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని డిఎల్ పురంలో శుక్రవారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎంఈఓ డివిడి ప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు, వెలుగు ఏపీఎం ఉష ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డుపై ప్రయాణం సాగించేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. గ్రామ సర్పంచ్ కిల్లాడ రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు కొండ్ర కనకరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ప్రసాదు శ్రీను, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులు, రవీంద్ర నాథ్ ఠాగోర్, ఇంగ్లీష్ క్లబ్ వ్యవస్థాపకులు, పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు వై. వెంకట రమణ, పిడి కిరణ్ పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: అడ్డురోడ్డు పాత నాలుగు రోడ్ల కూడలిలో వై.ఎస్.ఆర్.క్రాంతిపథం, డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగహన ర్యాలీ నిర్వహించారు. తిమ్మాపురం శ్రీ గాయత్రి కాలేజి



ఎస్.రాయవరంలో..

విద్యార్థులతో పాత నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. రహదారి భద్రతపై ప్రజలకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రి సత్యనారాయణ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల వైద్య శిబిరాలు

ప్రజాశక్తి -కొత్తకోట:జోష్ మిషన్ క్లినిక్ (ధర్మాసుపత్రి, ధర్మవరం) ఆధ్వర్యంలో కొత్తకోట అంబేద్కర్ యువజన సేవా సంఘం సహకారంతో స్థానిక అంబేద్కర్ కాలనీ -1 లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జ్వరం, జలుబు, కీళ్ల వాపు, నొప్పులు, బిపి, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించి సుమారు 154 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా జోష్ మిషన్ క్లినిక్ వ్యవస్థాపకులు ఫాదర్ కె.వర్గీష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ధర్మవరం గ్రామ సమీపంలో ఆసుపత్రి నిర్మాణం చేసి కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి నెల ఒక్కో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జి. కుమారస్వామి, త్రిష, సరస్వతి, ఎంపిటిసి పూడి దేవ, అంబేద్కర్ సంఘం సభ్యులు బి.బుల్లిబాబు, మల్లేటి రాజు, పూడి అప్పారావు, యూత్ సభ్యులు ఎం కనకరాజా, కె.ప్రసాద్, ఎన్ శివ, కె.శివ అమృతవల్లి తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు చేస్తున్న వైద్యులు

పాయకరావుపేట:మండలంలోని శ్రీరాంపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి అంకంపేట రామాలయం వద్ద వైయస్సార్ ఫ్యామిలీ క్లినిక్‌ను గ్రామ సర్పంచ్ గోసల కృష్ణ, ఎంపీటీసీ ఈసరపు సత్యనారాయణ, సెక్రెటరీ ఎస్.కె.హుస్సేన్ శుక్రవారం ప్రారంబించారు.వైద్యులు వై.తులసి నవీన, 104 మెడికల్ ఆఫీసర్ బత్తుల రత్న శేఖర్ రోగులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలను, అంగన్వాడీ పిల్లలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈ బాలాజీ సింగ్, హెల్త్ సూపర్వైజర్ డి.సూర్య నారాయణ. మలేరియా ఇంఛార్జి నోడల్ అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.



స్టవ్ ఇస్తున్న చైర్మన్

ఆసుపత్రికి గ్యాస్ స్టవ్ వితరణ

ప్రజాశక్తి -ఎస్.రాయవరం:మండలంలోని కొరుప్రోలు ఆయుర్వేద వైద్యశాలకు గ్యాస్ స్టవ్‌ను వైద్యాధికారి సుజాతకు పిఏసిఎస్ అధ్యక్షుడు చైర్మన్ శ్రీరామచంద్రరాజు, ఉపసర్పంచ్ కొరపాటి గోపాలం అందించారు. అడ్డురోడ్డు శ్రీ సుజాత భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమాని మండవ రాజశేఖర్ ఉచితంగా అందించారు. ఈ సంధర్భంగా శ్రీరామచంద్ర రాజు మాట్లాడుతూ, ప్రాచీన వైద్యమైన ఆయుర్వేదం మళ్లీ పుంజుకుంటుందన్నారు. కొరుప్రోలు ఆయుర్వేద వైద్యశాలలో అన్ని ధీరకాలిక వ్యాధులకు చికిత్స చేస్తున్నారన్నారు. జిల్లాలో మొదటగా పంచకర్మ యూనిట్ ను ఏర్పాటు చేశారన్నారు.



పూజలు చేస్తున్న పైలా

అన్నసమారాధనకు విరాళం

ప్రజాశక్తి-మాడుగుల:మండలంలోని కే.జే.పురంలో నిర్వహించిన గౌరీ పరమేశ్వరుల మహెూత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన అన్న సనారాదన కార్యక్రమానికి టిడిపి నేత పైలా ప్రసాదరావు విరాళం అందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన రూ.5వేలను నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బీసెట్టి శ్రీనివాసరావు, పైలా యువసేన అధ్యక్షులు దాడి రామ్ లక్ష్మణ్‌రావు, ఆదారి సన్యాసిరావు, తనకాల శివ, వేగి గాంధీ, వెంకటరావు, కోయెలాడ సన్యాసిరావు, మోహన్ పాల్గొన్నారు.

క్విజ్, వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-చీడికాడ:జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం చీడికాడ గ్రంధాలయ అధికారి ఎంఎస్ఎల్ జోగేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. చీడికాడ, ఖండివరం ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. పర్యవేక్షకులుగా సోషల్ అసిస్టెంట్ మాధవి, గాలి బాలు వ్యవహరించారు.

కోటవురట్ల:జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం శాఖ గ్రంధాలయంలో పలు పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు బాలికల, ప్రభుత్వ పాఠశాల, కేజీబీవీ విద్యార్థులు పాల్గొన్నట్లు శాఖ గ్రంధాలయ అధికారి అప్పలనాయుడు తెలిపారు.




గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

ఉపాధి హామీపై గ్రామసభ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని సిహెచ్. నాగాపురంలో మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యలమంచిలి రఘురం మాట్లాడుతూ, కొత్త పనులు గుర్తింపు, పంట కాలవలు, పుంత రోడ్లు, చెరువుల పూడికతీత పనులు గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆఫీసర్ ఈసీ రాధిక, ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి, మేట్లు గ్రామస్తులు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి-కోటవురట్ల:మండలంలోని సుంకపూర్ గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన శింగంపల్లి రమణ కుటుంబానికి జనసేన పార్టీ జిల్లా నాయకులు గడ్డం బుజ్జి నిత్యావసర వస్తువులు, బట్టలు, కూరగాయలు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. జనసేన నాయకులు సింగంపల్లి శ్రీనివాస్,బద్రి, నూకరాజు పాల్గొన్నారు.



సరుకులు ఇస్తున్న నాయకులు

వికలాంగుల పింఛన్ల తనిఖీ

ప్రజాశక్తి- కోటవురట్ల: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మండల పరిషత్ సిబ్బంది వికలాంగుల పింఛన్ వెరిఫికేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వికలాంగుల పథకాన్ని పరిశీలించడంతో పాటు వారి ఆధార్ కార్డులు అప్డేట్ చేస్తున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డు తీసుకొని పది సంవత్సరాలు పూర్తయిన వారంతా తిరిగి అప్డేట్ చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.



వెరిఫికేషన్ చేస్తున్న సిబ్బంది

20న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి -రోలుగుంట:మండలంలోని బుచ్చెంపేట గ్రామంలో జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 20న బిఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ నిర్వహిస్తున్నట్లు జైభీమ్ యూత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సినీ కథానాయకులు, నిర్మాత పీపుల్ స్టార్ ఆర్.నారాయణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు

కల్వర్టు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని వేంపాడులో శుక్రవారం కల్వర్ పనుల నిర్మాణాలకు ప్రజ ప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ సభ్యులు కుంచే మధు, సర్పంచ్ ఏడిద నూకరత్నం చేతుల మీదగా కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ నిధుల నుండి కల్వర్టు నిర్మాణం పనులను చేపడుతున్నట్లు ఎంపీటీసీ మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, సిఎస్‌పర్సన్ ఇంచార్జ్ అయినంపూడి మణిరాజు, పంచాయతీ కార్యదర్శి మజ్జి శ్రీను, ఇంజినీరింగ్ అధిజరిని బండారు ప్రశాంతి, గ్రామ పెద్దలు పల్లా రాంబాబు, పల్లా నాగరాజు, యాదగిరి నూకరాజు, కడిమి రమణ, దారబాల బుజ్జి, పిట్టా శ్రీను, వి.ఆర్.పి.బండారు రమణ, పెంకే రమణ, పేకేటి చక్రరావు తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న సిబ్బంది

అలరించిన కవి సమ్మేళనం

ప్రజాశక్తి -పాయకరావుపేట:స్థానిక శాఖా గ్రంథాల యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు ఆద్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కవి సమ్మేళనం పలువురిని ఆకట్టుకుంది. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు లింగాల యాజ్ఞవల్క్య శర్మ ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పలువురు కవులు తాము ఆలపించిన స్వీయరచనలను వినిపించారు. అనంతరం కవులు పన్నీరు సాయికుమార్, చింతకాయల గిరిబాబు, జమునాకిషోర్, ఎస్.రామకృష్ణ, వెలగా శేఖర్, వై.భీమసేన, ఎన్.వి.ఎస్.ఆచార్యులు, రామ్ కుమార్‌ల ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో. కమిటీ సభ్యులు సీతారామ్మూర్తి, కన్నారావు, యోగా గురువు ప్రసాద్, అచ్యుతరావు, సీతారామయ్య, తాళ్ళరావు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ జెడ్‌పిటిసి వేణుగోపాల్

కోర్టు పరిధిలోని విషయాలపై మాట్లాడటం తగదు

ప్రజాశక్తి-గొలుగొండ:కోర్టు పరధిలో ఉన్న విషయాలపై మాట్లాడకూడదనే విషయం కూడా ఎమ్మెల్యే గణేష్‌కు తెలియకపోవడం విడ్డూరంగా ఉందని గొలుగొండ మాజీ జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్ అన్నారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇరిగేషన్ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు కట్టారని తప్పుడు ఆరోపణలు మానుకొని పూర్తిగా తెలుసుకొని మాట్లాడాలన్నారు. కొత్తఎల్లవరం గ్రామంలో ఇరిగేషన్ స్థలం ఆక్రమించి ఇల్లు కట్టారని ఒంటరి మహిళ ఇల్లు ఒక్కటే కూలగొట్టడం సమంజసం కాదన్నారు. అనర్హలకు స్థలాలు ఇచ్చి వైసిపి నాయకులు లేనిపోని రాద్దాంతాలు చేస్తున్నారన్నారు. ఏఎల్‌పురం గ్రామంలో 176 మందికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తే 46 మంది అనర్హులని ఆయనన్నారు. నిజమైన లబ్దిదారులకి చిత్తశుద్ధిగా స్థలాలు ఇవ్వాలనుకుంటే ముందుగా ఆయా స్థలాలకు పట్టాలు ఇప్పించి పునాదులు కట్టిస్తే లబ్ధిదారునికి భరోసా కలుగుతుందన్నారు.

కక్ష పూరితంగానే ఇల్లు కూల్చివేత : సిపిఎం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:20 ఏళ్లుగా ఇల్లు నిర్మించుకొని కాపురం ఉంటున్న ఒక పేద మహిళ ఇంటిని ప్రభుత్వ అధికారులు దగ్గరుండి కూల్చివేయడం కక్ష సాధింపు చర్యగా ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.సత్తిబాబు అన్నారు. గొలుగొండ మండలం ఎల్లవరం గ్రామంలో ప్రభుత్వ అధికారులు దగ్గరుండి కూల్చి వేసిన పావడ వెంకటలక్ష్మి ఇంటిని సిపిఎం నాయకులు పరిశీలించారు. వెంకటలక్ష్మికి ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ఇంటిని కూల్చి వేయడం దారుణమన్నారు. ఆమె ఇప్పుడు గుడిలో కాపురం ఉంటుందన్నారు. ఈ ఇంటిని కూల్చిన తర్వాత మరో ఆరు ఇల్లు ఖాళీ చేయమని నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఇల్లు ఖాళీ చేయమనడం దారుణన్నారు. ఇప్పుడు నోటీసులు ఇచ్చిన ఇళ్లు ఉండటంతో ప్రభుత్వానికి ఎటువంటి నష్టం లేదని తెలిపారు. ఆయనతో పాటు శ్రీకాంత్ ఉన్నారు.



ఇంటిని పరిశీలిస్తున్న సిపిఎం నేత సత్తిబాబు

బాధిత మహిళకు న్యాయం చేయండి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:గోల్కొండ మండలం మండలం కొత్తఎల్లవరం బాధిత మహిళ పావాడ వెంకటలక్ష్మికి పునరావాసం కల్పించి మానవతా దృక్పదంతో న్యాయం చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆర్డీవో జయరాంకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, పునరావాసం కల్పించకుండా పావాడ వెంకటలక్ష్మి ఇంటిని కూల్చివేశారని, ప్రస్తుతం ఆ కుటుంబం గుడిలో తలదాచుకునే పరిస్థితి ఉందన్నారు. కూల్చివేసిన ఇంటికి సంబంధించి ఇంటి పన్నులు కట్టించుకున్నారని, కరెంట్ బిల్లు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు రేగుబల్ల శివ, గూడెపు తాతబాబు, రమణ, రాజు, నమ్మి మంగరాజు పాల్గొన్నారు.

ఎంఇఒగా అప్పారావు

ప్రజాశక్తి -కోటవురట్ల:మండల విద్యాశాఖ అధికారిగా పెన్నడ అప్పారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం ఇక్కడ పని చేసిన విద్యాశాఖ అధికారి కామేశ్వరరావు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుతం రాయవరం మండలం నారాయణపట్నం పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా పలు సంఘాల ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ సొంత మండలంలో విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు.





అభినందనలు తెలుపుతున్న జర్నలిస్టులు

ఆర్‌డిఒ జయరాంకు అభినందనలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో జయరామ్‌ను ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు స్వామి ఆధ్వర్యంలో పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కిషోర్ చింతల, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పారావు, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ పసుపులేటి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నర్సీపట్నం ఏరియా అధ్యక్షుడు విజయ్ పాల్గొన్నారు.



ఆడుతున్న క్రీడాకారులు

ఉత్సాహంగా బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి-కొత్తకోట:రావికమతం మండలం టి అర్జాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లాస్థాయి ఎంపిక కమిటీ సారథ్యంలో జరిగింది. అండర్ 14, 17 విభాగాలలో జిల్లా వ్యాప్తంగా సుమారు 28 జట్లకు చెందిన బాల, బాలికలు ఈ ఎంపిక పోటీలల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను స్పోర్ట్స్ డైరెక్టర్ జె.శ్రీనివాసరావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి శేఖర్, ఎంపిపి పైల రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎం. భవాని ప్రసాద్, దంట్ల వెంకట రమణ, గ్రామ సర్పంచ్ ఎం.అర్జున, ఎంఈఒ జయలక్ష్మి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి ఆదిమూర్తి, కె.జగ్గారావు, ఇల్లపు సన్యాసినాయుడు, సిఆర్‌పి జి.రామారావు, పిడి రమేష్ నాయుడు, స్కూల్ కమిటి చైర్మన్ శివయ్య నాయుడు పాల్గొన్నారు.

సారా స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి -కొత్తకోట:కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో గంపవానిపాలెం శివారు అట్లంపాలెం అటవీ ప్రాంతంలో శుక్రవారం నాటు సారా తయారీ స్థావరాలపై కొత్తకోట ఎస్ఐ విభూషణరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు రెండు వేల లీటర్ల సారా తయారీకి సిద్ధం చేసిన బెల్లం పులుపులను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ విభూషణరావు మాట్లాడుతూ, సారా సేవించడంతో ప్రజల ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు.

వేతన సవరణ చేయకపోతే ఆందోళన

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులకు వేతన సవరణ చేయడంలోయాజమాన్యం, గుర్తింపు యూనియన్ విఫలమయ్యాయని ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ విమర్శించారు. శుక్రవారం ప్లాంట్‌ఎల్ఎంఎంఎం పార్కులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సంస్థ ప్రగతిలో కీలకపాత్ర వహిస్తున్న కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఆర్థికప్రయోజనాలకు పూర్తిగా గండిపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సెయిల్ కార్మికులు ఇప్పటికే నూతన వేతనాలు తీసుకుంటున్నారని, ఎన్‌జెసిఎస్‌లో వేతన ఒప్పందం జరిగిందని, కానీ నేటి వరకు స్టీల్‌ప్లాంట్‌లో వేతన సవరణ జరగలేదన్నారు. వేతన సవరణ చేయకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామన్నారు. ఆస్పత్రిలో సౌకర్యాలు మెరుగుపర్చి రిఫరల్ విధానం కార్మికులకు అనుకూలంగా చేయాలన్నారు. పూర్తి స్థాయిలో మందులు అందుబాటులోఉంచాలన్నారు. ప్లాంట్‌లో కార్మికులను నియమించాలని నిర్వాసితులకు ఉపాధి కల్పించాలన్నారు. అర్హులైన నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నీరుకొండ రామచంద్రరావు, కారు రమణ, ఎస్ఎ.నాయుడు, బీఎంకెనాయక్, కొవిరి అవతారం, మద్ది అప్పలరాజు, కస్తూరావు, వెంకటరాజు, మొల్లి ఈశ్వరరావు, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, గోపాల్‌రాజు, కొమ్ము ప్రసాద్, పీవీ.రమణమూర్తి, పీవీ.నగేష్, గోపినారాయణ, ప్రసాద్, రమణయ్య, శ్రీలేఖ, వైవిరమణ, డి.మోహన్స్ బంటు రాము, వెంకటరావు, రవి, నర్సింగరావు, గంగవరం గోపి పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్

అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:మున్సిపాలిటీలో ఆరు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలోనే మున్సిపాలిటీ చైర్పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి పనులు ప్రారంభించారు. 14వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఈ పనులు చేపడుతున్నట్టు ఆమె తెలిపారు. ఆరు కోట్ల రూపాయల పనులకు టెండర్లు దాఖలు అయ్యాయని ఆమె అన్నారు. మున్సిపాలిటీ ప్రతివార్డులో సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్‌తో కలిసి కృషి చేస్తున్నామని, మౌలిక సదుపాయాలు సమకూర్చేందుకు ప్రణాళికల సిద్ధం చేస్తున్నట్లు ఆమె అన్నారు. 17వ వార్డులో పైల శ్రీనివాస్ ఇంటి నుండి ప్రకాష్ ఇంటివరకు పది లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మించేందుకు శంఖుస్థాపన చేసారు. అదే వార్డులో 7 లక్షలతో మరో సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుడబండి నాగేశ్వరరావు, శెట్టి బాబులు పాల్గొన్నారు.



ఎంఇఒ కిరణ్మయి సస్పెన్షన్

ప్రజాశక్తి-రోలుగుంట: ఎమ్మార్పీ నిధులు దుర్వినియోగంపై రోలుగుంట మండల విద్యాశాఖాధికారి కిరణ్మయిని సస్పెండ్ చేస్తూ ఆర్‌జేడి జ్యోతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రోలుగుంటకు చెందిన ఎం.శివరామ్ నాలుగేళ్లుగా ఎంఇఒ ఆఫీసుకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులపై సహ చట్టం ద్వారా తీసుకొని స్పందనలో ఫిర్యాదు చేశాడు. దీంతో ఫిర్యాదుపై డిప్యూటీ డిఈఒ లక్ష్మణరావు విచారణ చేపట్టి నివేదికను అందించారు. అవకతవకలు జరిగినట్లు రుజువు కావడంతో ఆమెను సస్పెండ్ చేశారు.

మోటోవాల్ట్ మల్టీ బ్రాండ్ సూపర్ బైక్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలోని యువత ఆకాంక్షలకు అనుగుణంగా స్పోర్ట్స్, అడ్వెంచర్, ట్యూరల్ అండ్ క్రూయిజర్ వాహనాలను అందిస్తామని దేశీయ ఏకైక బహుళ బ్రాండ్ సూపర్ బైక్ ఫ్రాంచైజ్ మోటో వాల్ట్ మేనేజింగ్ డైరెక్టర్ వికాస్ ఝబక్ తెలిపారు. అధీస్వర్ ఆటో రైడ్ ఇండియా ఆధ్వర్యంలో నగరంలోని ఇసుకతోట వద్ద శుక్రవారం మోటోవాల్ట్ మల్టీ బ్రాండ్ సూపర్ బైక్ షోరూంను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నేటి ఆధునిక యువత ఆకాంక్షలకు అనుగుణంగా ఆటోమొబైల్ రంగం కూడా ఆధునికత, సాంకేతికతల మేళవింపుతో నూతన ఆవిష్కరణలు చేస్తూ ముందుకు దూసుకుపోతోందన్నారు. తాము ఈ వ్యాపారావకాశాలను అందిపుచ్చుకుని నాణ్యమైన వాహనాలను సరఫరా చేస్తామన్నారు. తమ ముఖ్యమైన ప్రతి వినియోగదారునికీ సూపర్ బైక్ అనుభవం అత్యుత్తమంగా వుండేలా భారతదేశం అంతటా పలు టచ్ పాయింట్లను ప్రారంభిస్తామన్నారు. ఝబక్ ఆటో ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఝబక్ మాట్లాడుతూ తమ వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేసి వారి మన్ననలందుకుంటామన్నారు. కార్యక్రమంలో మోటో వాల్ట్ నెట్‌వర్క్ డెవలపర్ ఫరూఖ్‌ఖాన్, స్థానిక ఏజెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



షోరూంను ప్రారంభిస్తున్న అతిథులు



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు

చెకుముకి టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-మాడుగుల:జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ శుక్రవారం నిర్వహించారు. గత నెల 28 న పాఠశాలల స్థాయిలో ఈ పోటీలు నిర్వహించగా, అర్హత సాధించిన మాడుగుల, చీడికాడ, బుచ్చయ్యపేట మండలాలకు చెందిన విద్యార్థులకు మండల స్థాయి పోటీలు స్థానిక వీనస్ కోచింగ్ సెంటర్‌లో నిర్వహించారు. పాఠశాలల స్థాయిలో పాల్గొన్న వారికి ధ్రువపత్రాలతో పాటు నమ్మకాలు వాస్తవాలు, సైన్స్ నిజాలు, స్టీఫెన్ హాకింగ్ జీవిత చరిత్ర పుస్తకాలు పంపిణీ చేశారు.

న్యాయవాది శ్రీనాథు ప్రసాదరావు, మాడుగుల వర్తక సంఘం, హై స్కూల్ హెచ్ఎం బివి జగన్నాథం సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక డివిజన్ కమిటీ అధ్యక్షులు సురేష్ శాంతో, ప్రధాన కార్యదర్శి తాళపు రెడ్డి నాగచంద్ర కార్యదర్శి, గౌరీ పట్టపు మహేష్, ఉపాధ్యక్షులు జాగాని ఈశ్వరరావు, కోశాధికారి గొట్టాలు చిన్నం నాయుడు పాల్గొన్నారు.

ఐఎన్‌సిఇ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యాన రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : 69వ జాతీయ కో-ఆపరేటివ్ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఐఎన్‌సిఇ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు వద్ద గల రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. నేవల్ డాక్ యార్డ్ సీనియర్ జనరల్ మేనేజర్ కమొడోర్ ఆర్‌కె కాంభోజ్ రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎన్‌సిఇ కో-ఆపరేటివ్ సొసైటీ ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన సహకార శాఖ జాయింట్ రిజిస్ట్రార్, జిల్లా సహకార శాఖాధికారి ఎన్‌డి.మిల్టన్ మాట్లాడుతూ అందరి కోసం ఒకరు, ఒక్కరి కోసం అందరూ అనే సహకార సూత్రాన్ని అక్షరాలా పాటిస్తూ నౌకాదళంలోనూ, రాష్ట్రంలోనూ ఆదర్శవంతమైన సొసైటీగా అభివృద్ధి చెందడం గొప్ప విషయమన్నారు. సభ్యుల ఆర్థిక అవసరాలను తీర్చడమే కాకుండా రక్తదాన శిబిరం, జాతీయ విపత్తుల సమయంలో ప్రజలను ఆదుకొనే సామాజిక బాధ్యతలు చేపట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి పి.రవికుమార్ మాట్లాడుతూ ఐఎన్‌సిఇ సొసైటీకి చెందిన 125 మంది రక్తదాన కార్యక్రమంలో పాల్గొనడాన్ని మెచ్చుకున్నారు. సొసైటీ మాజీ కార్యదర్శి, ప్రస్తుత సూపర్‌వైజర్ కౌన్సిల్ మెంబర్, సిఐటియు రక్షణ రంగ విభాగం నాయకులు రెడ్డి వెంకటరావు శిబిరాన్ని సందర్శించి దాతలను అభినందించారు. సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.చిన్నారావు, వై.శివాజీ, ఎన్‌సిఇ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.నాగేశ్వరరావు, సొసైటీ ఉపాధ్యక్షులు కెవివివిడిఎస్.కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ వైఎ.రాజేష్, కోశాధికారి ఎం.రత్నాకర్‌రావు, డైరెక్టర్లు వి.వెంకటేష్, ఎన్.ధనుంజయ, సూపర్‌వైజర్ కౌన్సిల్ మెంబర్లు ఆర్.అయ్యప్పన్, బి.రామేశ్వర రావు, కె.చినఅప్పారావు, సూపర్‌వైజరీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.విశ్వేశ్వరరావు, కల్యాణ చక్రవర్తి, రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ ఎస్‌కెఎల్.రావు పాల్గొన్నారు.



రక్తదాతను అభినందిస్తున్న అతిథులు